మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 39 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada




# రేవంత్‌ను ముట్టుకుంటే షాక్ కొడుతుంది..



మహబూబ్‌నగర్ (ప్రజా మంటలు): కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. రేవంత్‌ను ముట్టుకుంటే షాక్ కొడుతుందని, తాను హైటెన్షన్ వైర్ లాంటివాడినని చెప్పారు. కేసీఆర్ కథలకు కాలం చెల్లిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కాపాడుకునే శక్తి తనకు ఉందన్నారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టుగడ్డ చైరస్తా నుంచి క్లాక్ టవర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. క్లాక్ టవర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్‌లో రేవంత్ మాట్లాడుతూ.. పార్లమెంటులో నోరు లేకపోయినా, పాలమూరులో ఇల్లు లేకపోయినా 2009 లోక సభ ఎన్నికల్లో కేసీఆర్‌ను పాలమూరు ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. అయినా కేసీఆర్ పాల మూరు జిల్లాకు ఏం చేయలేకపోయారని విమర్శించారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్న పాలమూరులో ప్రాజెక్టులు కట్టలేదని, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో సహకరించలేదని దుయ్యబట్టారు. పరిశ్రమలు కూడా కట్టలేదని మండిపడ్డారు. ఎంపీ శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్‌లో ఏరోజు పాలమూరు గురించి మాట్లాడలేదని విమర్శించారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. 'ప్రజలు కారును బొంద తీసి పాతిపెట్టారు. కారును తూకం పెట్టి అమ్మడే. రేవంత్ రెడ్డి హై టెన్షన్ వైర్. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ వైపు చూస్తూ నీ సంగతేంటో చూస్తాం. మా ఎమ్మెల్యేలను ముట్టుకో చుద్దాం. ఎమ్మెల్యేలను కంచె వేసి కాపాడుకుంటా. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం. స్వయం


మిగతా 2లో..


# ఇరాన్‌పై ప్రతీకార దాడులు

### క్షిపణి దాడులు చేసిన ఇజ్రాయిల్



టెహ్రాన్,ఏప్రిల్19 (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ అన్నంత పనీ చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా ఆ దేశం క్షిపణలను ప్రయోగించినట్లు అమెరికాకు చెందిన ఓ సైనికాధికారి వెల్లడించారు. ఇరాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున పెద్ద ఎత్తున పేలుడు శబ్దాలు వినిపించినట్లు వార్తలు వెలువడిన కాసేపటికే సదరు అధికారి ఈ విధంగా స్పందించారు. తమ దేశంపై పరిమిత స్థాయిలో దాడికి దిగినా.. పరిణామాలు తీవ్రంగానే ఉంటాయని ఇజ్రాయెల్‌ను ఇరాన్ ప్రధాని ఇబ్రహీం రైసీ హెచ్చరించిన రోజు వ్యవధిలో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. తాము మరింత భారీ దాడులకు దిగితే ఇజ్రాయెల్ మిగలదని ఆయన తేల్చి చెప్పారు. ఇరాన్‌లో అణు కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న ఇస్ఫహాన్ నగరంలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు శబ్దాలు వినిపించినట్లు స్థానికులు తెలిపారు. అవి ఏంటనేది ఇంకా అక్కడి ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు. కానీ, ముందు జాగ్రత్తగా దేశవ్యాప్తంగా గగనతలాన్ని మూసివేసింది. వాణిజ్య, పౌర విమానాలకు అనుమతులను రద్దు చేసింది. మరికొన్నింటిని


మిగతా 2లో..


# టర్కీలో భారీ భూకంపం..

### 5.6 తీవ్రతతో కంపించిన భూమి

టోకట్ ప్రావిన్స్,ఏప్రిల్19 (ప్రజా మంటలు): టర్కీలో భారీ భూకంపం సంభవించింది. సెంట్రల్ టర్కీలో 5.6 తీవ్రతతో భూమి కంపించినట్లు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. స్థానిక మీడియా తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటి వరకూ భూకంపం కారణంగా ఎలాంటి


మిగతా 2లో..




# దిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం

### సిబిఐ కేసులోనూ అప్రూవర్‌గా మారిన శరత్ చంద్రారెడ్డి



న్యూఢిల్లీ,ఏప్రిల్19 (ప్రజా మంటలు): దిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. గతంలో ఈడీ కేసులో అప్రూవర్‌గా మారిన నిందితుడు శరత్ చంద్రా రెడ్డి, సీబీఐ నమోదు చేసిన కేసులోనూ అప్రూవర్‌గా మారారు. సెక్షన్ 164 కింద సీబీఐ కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. ఆయన వాంగ్మూలాన్ని ప్రత్యేక కోర్టు జడ్జి నమోదు చేసుకున్నారు. దీంతో మద్యం వ్యవహారంలో సీబీఐ, ఈడీ వేర్వేరుగా నమోదు చేసిన 2 కేసుల్లోనూ శరత్‌చంద్రారెడ్డి అప్రూవర్‌గా మారినట్లయింది. దిల్లీ మద్యం వ్యవహారం కేసులో ఇటీవల ఎమ్మెల్సీ కవితను సీబీఐ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారంటూ సీబీఐ కోర్టుకు తెలిపింది. శరత్ చంద్రారెడ్డిని రూ.25 కోట్లు కవిత డిమాండ్ చేశారని న్యాయస్థానానికి వివరించింది. ఈ నెల 23 వరకు సీబీఐ కోర్టు కవితకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

# దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- తమిళనాడులో స్టాలిన్ సహా ప్రముఖుల ఓటు
- రాజస్థాన్‌లో ఓటేసిన సిఎం భజన్‌లాల్ శర్మ
- మధ్యప్రదేశ్‌లో ఓట్ వేసిన కమల్‌నాథ్

న్యూఢిల్లీ,ఏప్రిల్19 (ప్రజా మంటలు): దేశంలో తొలివిడత లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శుక్రవారం ఉదయం ప్రారంభం అయ్యింది. తొలి విడతలో 21 రాష్ట్రాల్లోని 102 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల్లోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పలువురు నేతలు ఇప్పటికే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీఎం స్టాలిన్, తమిళనాడు సౌత్‌లో తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై, సేలంలో పళనిస్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పి చిదంబరం శివగంగ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ ఆర్థిక మంత్రి పన్నీర్ సెల్వం, తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో పాటు పలువురు


మిగతా 2లో..







# తెలంగానలో భారీగా నామినేషన్లు

### ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల దాఖలు

హైదరాబాద్,ఏప్రిల్ 19 (ప్రజా మంటలు): తెలంగాణలో నామినేషన్ దాఖలు పక్రియ ఊపందుకుంది. వివిధ స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. భారీ ర్యాలీలతో హోరెత్తించారు. కరీంనగర్ లోక్‌సభ భాజపా అభ్యర్థిగా బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున కుటుంబ సభ్యులు నామపత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నిజామబాద్‌లో ధర్మపురి అర్వింద్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించారు. హైదరాబాద్ లోక్‌సభ ఎంఐఎం అభ్యర్థిగా అసదుద్దీన్ ఒవైసీ, నాగర్‌కర్నూల్ భారాస అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్,


మిగతా 2లో..


## ప్రజా నాడి




# మండుటెండలతో జనం బెంబేలు

### అక్కడక్కడా జల్లులు కురిసినా తగ్గని వేడిమి




హైదరాబాద్,ఏప్రిల్ 19 (ప్రజా మంటలు): తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. ఉదయం 8 గంటల నుంచే వేడి ఎక్కువవుతోంది. అక్కడక్కడా జల్లులు పడ్డా, అకాల వర్షాలతో తాత్కాలిక ఉపశమనం కలిగినా ఎండవేడిమి మాత్రం తగ్గడం లేదు. కొన్నిచోట్ల మబ్బులు పట్టినా వేడిమి తగ్గడం లేదు. రాష్ట్రంలో వడదెబ్బకు గురై పలువురు మృత్యువాత పడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామారావుపల్లిలో మట్కం గంగారాం (42), కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ లో పూదరి కనకయ్య (70), కుమురం భీం జిల్లా కౌటాల మండలం జనగాంలో వేలాది మధుకర్ (24), జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో కావలి వెంకటమ్మ (60), ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం దస్నాపూర్ పంచాయతీ దస్నాపూర్ గూడలో కరాడే విష్ణు (45) వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. అలాగే, మహబూబ్ నగర్ జిల్లా కోయిల్ కొండ మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన కావలి నీలకంఠం (32) పిడుగుపాటుతో మృతి చెందారు. అన్ని జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 21న గద్వాల,


మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# దేశవ్యాప్తంగా తొలిదశ పోలింగ్ ప్రారంభం

ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సినీ రంగానికి చెందిన ప్రముఖులు కూడా ఓటు వేశారు. రజినీకాంత్, కుష్బూ, కార్తీక్, అజిత్, శివకార్తికేయన్ ఉదయాన్నే వచ్చి తమ ఓటు వేశారు. పోలింగ్ పక్రియ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. సమస్యాత్మక ప్రాంతాల్లో ఓ గంట ముందుగానే పోలింగ్ ముగియనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. గత ఎన్నికలకు ఈ ఎన్నికలకు చాలా తేడాలు ఉన్నాయి. ప్రస్తుతం తమిళనాడులో త్రిముఖపోరు నెలకొంది. డీఎంకే, ఏడీఎంకే, బీజేపీ కూటముల మధ్య హోరా హోరీ పోరు కొనసాగుతోంది. రాజస్తాన్‌లోనూ పోలింగ్ ప్రశాంతంగా మొదలయ్యింది. ఉదయం 7 గంటలకే పోలింగ్ పక్రియను ప్రారంభించారు ఎన్నికల అధికారులు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్లు క్యూ లైన్లలో నిల్చున్నారు. రాజస్తాన్ సీఎం భజనలాల్ శర్మ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మధ్యప్రదేశ్‌లో కూడా లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ పర్వం కొనసాగుతోంది. మాజీ సీఎం కమల్‌నాథ్ ఓటు హక్కు వినియోగించుకోగా ఆయన కుమారుడు, కాంగ్రెస్ నేత నకుల్ నాథ్ చింద్వారా లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. చింద్వారాలో పోలింగ్ కొనసాగుతోంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ఉదయాన్నే వచ్చి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు ఓటర్లు. దీంతో మధ్యాహ్నం సమయానికే మంచి పోలింగ్ శాతం నెలకొనే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.





## రేవంత్‌ను ముట్టుకుంటే షాక్ కొడుతుంది..

సహాయక బృందాలతో మహిళా సంఘాలను ఆదుకున్నాం. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోయినా మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం.కేంద్రం నుంచి 30 వేల కోట్లు రాబట్టి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తాం. గజ్వేల్ దొరలు–గద్వాల గడీల దొరసాని ప్రజలను బానిసల్లాగా మార్చుకున్నారు. 70 ఏళ్లలో పాలమూరుకి మంత్రి పదవి ఇవ్వడానికి మీన మేషాలు లెక్క పెట్టారు. అలాంటిది 70 ఏళ్ల తర్వాత పాలమూరుకి సువర్ణ అవకాశమొచ్చింది. ఎస్సీ వర్గీకరణ సాధించే బాధ్యత మాది. మీ బిడ్డగా అడుగుతున్న. ఒక్కసారి పాలమూరులోని రెండు పార్లమెంటు స్థానాలను గెలిపించి ఇవ్వండి.డీకే అరుణ మోదీ చేతిలో ఉంది. పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా తేలేకపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం మీద శాపనార్ధాలు పెడుతున్నారు. వంద రోజులు కాకమునపే ప్రభుత్వాన్ని కులదోయాలని కుట్రలు చేస్తున్నారు. కేసీఆర్ కాలం చెల్లింది, కారు షెడ్డుకు పోయింది. నాడు పలుగు పారాబట్టి పాలమూరు నుంచి వలసలు పోయేటోళ్లు. నేడు అదే పాలమూరు బిడ్డ నాయకుడై దేశం నలుమూలలు తిరిగి పాలమూరు ప్రతిష్ట పెంచాడు. పాలమూరు అభివృద్ధి కావాలంటే రెండు ఎంపీ సీట్లు గెలవాల్సిందే. వంశీ చంద్ రెడ్డిని, మల్లు రవిని లక్ష మెజార్టీతో గెలిపించాలి. రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలి' అని రేవంత్ కోరారు





## ప్రధాని పిలుపు మేరకే జైల్లోనే కేజ్రీవాల్ హత్యకు కుట్ర

### ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు

న్యూఢిల్లీ,ఏప్రిల్19 (ప్రజా మంటలు): ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆరోగ్యంపై కొనసాగుతున్న వివాదం మధ్య, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌ను హతమార్చేందుకు ప్రధాని సూచన మేరకు తీహార్ జైలులో కుట్ర జరుగుతోందని ఆ పార్టీ ఆరోపించింది. అరవింద్ కేజ్రీవాల్ మూడు దశాబ్దాలుగా మధుమేహ వ్యాధిగ్రస్తుడని, ఆయనకు ఇన్సులిన్ చాలా ముఖ్యమన్నారు. అయితే ఆయనకు ఇన్సులిన్ ఇవ్వడం లేదని ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో అన్నారు. దీనిపై ఎన్నికల సంఘానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేసి సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తామన్నారు.అరవింద్ కేజ్రీవాల్‌పై తీవ్ర కుట్ర జరుగుతోందని సంజయ్ సింగ్ విలేకరుల సమావేశంలో అన్నారు. నా ప్రకటనపై చాలా మంది అభ్యంతరం వ్యక్తం చేశారు, కానీ నాకు తెలిసినంతవరకు బీజేపీ అతడిని చంపే స్థాయికి వెళ్లవచ్చు. అరవింద్ కేజ్రీవాల్‌పై లోతైన కుట్ర జరుగుతోందని, జైలులో ఆయనకు ఏమైనా జరగవచ్చని అరవింద్ కేజ్రీవాల్ కుటుంబం పట్ల పూర్తి బాధ్యతతో, ఆందోళనతో చెబుతున్నానని సంజయ్ సింగ్ అన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌ను జైల్లో టెర్రరిస్టులా చూస్తున్నారని, ఆయన కుటుంబాన్ని పంజాబ్ ముఖ్యమంత్రికి ఎలా పరిచయం చేశారో చూడండి అని సంజయ్ సింగ్ అన్నారు.ఇదొక్కటే కాదు, మీడియాలో తప్పుడు వార్తలను ప్రచారం చేసేందుకు ఇడి, జైలు అధికారులు కుట్ర పన్నారని సంజయ్ సింగ్ తీవ్ర ఆరోపణలు చేశారు. జైలులో ఉన్న ఏ వ్యక్తి వ్యక్తిగత సమాచారాన్ని ఇలా ప్రచారం చేయకూడదు. అరవింద్ కేజ్రీవాల్ గత 30 ఏళ్లుగా మధుమేహ వ్యాధిగ్రస్తుడని, ఇన్సులిన్ తనకు చాలా ముఖ్యమని, ఇది ప్రాణాలను రక్షించే ఔషధమని, సమయానికి అందుబాటులో లేకుంటే రోగి చనిపోవచ్చునని సంజయ్ సింగ్ అన్నారు. కానీ ప్రధాని సూచనల మేరకు అరవింద్ కేజ్రీవాల్‌కు ఇన్సులిన్ ఇవ్వడం లేదంటూ ముఖ్యమంత్రి జీవితంతో ఆటలాడుకుంటున్నారు.ఎయిమ్స్‌లో భయంకరమైన నేరస్థులకు కూడా చికిత్స అందిస్తున్నారని, అరవింద్ కేజ్రీవాల్ డైట్ గురించి ఇడి అధికారులు తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని సంజయ్ సింగ్ అన్నారు. కుట్ర, ఈడీ, జైలు, ఎల్‌జీ ఆఫీసులో పాల్గొన్న వారందరిపై ఎన్నికలతోపాటు సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తాం. అరవింద్ కేజ్రీవాల్‌కు షుగర్ ఎక్కువగా ఉన్నా ఇన్సులిన్ ఇవ్వలేదని, దీనిపై ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామన్నారు. మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు అరవింద్ కేజ్రీవాల్ జీవితంతో ఆడుకునేందుకు తీవ్ర కుట్ర జరుగుతోందని సంజయ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మీ కోసం అహోరాత్రులు శ్రమించిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈరోజు జైలులో ఉన్నారని, అతనిపై తీవ్ర కుట్ర జరుగుతోందని ప్రజలకు విజ్ఞప్తి చేస్తాను.



## టర్కీలో భారీ భూకంపం..

ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. టర్కీ రాజధాని అంకారాకు తూర్పున 450 కిలోమీటర్ల దూరంలోనున్న టోకట్ ప్రావిన్స్ లోని సులుసరాయ్ నగరంలో భూకంపం సంభవించినట్లు డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్ మెంట్ ప్రెసిడెన్సీ వెల్లడించింది. కాగా.. ఉన్నట్టుండి భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 19 ఉదయం 1.20 గంటల సమయంలో భూ ప్రకంపనలు సంభవించగా.. నిద్రలో ఉన్న ప్రజలు ఉలిక్కిపడ్డారు. కాగా.. గతేడాది ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం టర్కీ చరిత్రలోనే మరచిపోలేనిది. సౌత్ టర్కీలో 7.8 తీవ్రతతో భూమి కంపించగా.. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నివాసం లేక అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రకృతి సృష్టించిన ఈ విలయాన్ని తలచుకుంటే.. ఇప్పటికీ బెదిరిపోతున్నారు టర్కీవాసులు.



## బిఆర్ఎస్‌కు మరో షాక్

### సిఎం రేవంత్‌తో ప్రకాశ్ గౌడ్ భేటీ

### నేడు కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం

హైదరాబాద్,ఏప్రిల్19 (ప్రజా మంటలు):
లోక్ సభ ఎన్నికల ముందు గ్రేటర్‌లో బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. శనివారం రేవంత్ సమక్షంలో ప్రకాశ్ గౌడ్ తన అనుచరులతో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తోంది. జనవరి 28న ప్రకాశ్ గౌడ్ సీఎం రేవంత్ ను కలిశారు. అప్పటి నుంచి ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతోంది. అయితే తాను పార్టీ మారడం లేదని.. నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తాజాగా మరోసారి సీఎం రేవంత్ ను కలవడంతో ప్రకాశ్ గౌడ్ చేరిక ఖాయమైనట్లు తెలుస్తోంది.



బీఆర్ఎస్ నుంచి గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటి వరకు ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ప్రకాశ్ గౌడ్ కూడా పార్టీ మారితే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరుతుంది.

# నిప్పుల కొలిమిలా రాష్ట్రం





మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి జిల్లాల్లో.. ఈ నెల 22న ఈ జిల్లాలతో పాటు హైదరాబాద్, కామారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, సిరిసిల్ల, పెద్దపల్లి, నిజామాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కరీంనగర్, జగిత్యాల జిల్లాల్లో 40 డిగ్రీల లోపు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 20, 21 తేదీల్లో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, ఏపీలోనూ వడగాల్పులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. సాధారణం కంటే 3 – 6 డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రానున్న 2 రోజుల్లో ఉష్ణోగ్రతలు, వడగాల్పులు మరింత తీవ్రం కానున్నాయి. అదే సమయంలో ద్రోణి ప్రభావంతో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గురువారం అత్యధికంగా అల్లూరి జిల్లా ఎర్రంపేట, పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడల్లో 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత రికా÷–దంల్గ÷ంది. శుక్రవారం 91 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 245 మండలాల్లో వడగాల్పులు వీయనున్నాయి. శనివారం 29 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 215 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశాలున్నాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఇకపోతే 6 జిల్లాల్లో రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యధికంగా నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం, మంచిర్యాల జిల్లా హాజిపూర్ మండలాల్లో 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏప్రిల్ నెలకు సంబంధించి గత పదేళ్లలో ఇదే అధిక ఉష్ణోగ్రత కావడం గమనార్హం. నల్గొండ, ఆదిలాబాద్ జిల్లాలను మినహాయిస్తే మిగిలిన జిల్లాల్లో ఏప్రిల్ నెలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు తాకడం కూడా ఇదే మొదటిసారి. అటు, 5 జిల్లాల్లో 44.9 డిగ్రీలు, 4 జిల్లాల్లో 44.8 డిగ్రీలు నమోదయ్యాయి. సగటున 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ మేర అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా ప్రజలు అల్లాడుతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే మేలో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం 6 జిల్లాల్లోని 17 మండలాల్లో వడగాలులు వీచాయి. సూర్యాపేట జిల్లా మఠంపల్లి, పాలకేడు, నూతన్ కల్, మునగాల, నల్గొండ జిల్లా అనుముల హాలియా, నాంపల్లి, తిరుమలగిరి (సాగర్), భద్రాద్రి జిల్లా సుజాతనగర్, కొత్తగూడెం, చంద్రుగొండ, వరంగల్ లోని ఖిల్లా వరంగల్, దుగ్గొండి, చెన్నారావుపేట, సిద్దిపేట జిల్లాలోని ధూల్ మిట్ట, సిద్ధిపేట పట్టణం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేర్యాల, రేగొండ మండలాల్లో వడగాలులు వీచాయి. వడగాలులు, అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. వృద్ధులు, చిన్నారులు అవసరమైతేనే బయటకు రావాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం హెచ్చరించింది. వడదెబ్బకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అత్యవసరం అయితేనే బయటకు రావాలని తెలిపింది.

# సంతానం కోసం గరుడప్రసాద వితరణ

### చిలుకూరు ఆలయానికి పోటెత్తిన భక్తులు - భారీగా ట్రాఫిక్ జామ్‌తో కదలని వాహనాలు

హైదరాబాద్,ఏప్రిల్19 (ప్రజా మంటలు):
నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. గరుడ ప్రసాద వితరణపై విస్తృత ప్రచారం నేపథ్యంలో చిలుకూరు బాలాజీ ఆలయానికి భారీగా భక్తులు పోటెత్తారు. మాసబ్‌ట్యాంక్ నుంచి మెహదీపట్నం, నానల్ నగర్, లంగర్‌హౌస్, సన్‌సిటీ, అప్పా జంక్షన్ మీదుగా చిలుకూరు ఆలయం వరకు 10 కి.మీ పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. భక్తులు వాహనాల్లో రావడంతో చిలుకూరు బాలాజీ ఆలయం వైపు వెళ్లే మార్గంలో శుక్రవారం ఉదయం భారీగా ట్రాఫిక్ జాం నెలకొంది. సంతానం లేని వారికి గరుడ ప్రసాదం వితరణపై ప్రచారం నేపథ్యంలో ఉదయం నుంచే భారీగా భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ క్రమంలో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. వాహనాదారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలిలోని ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండిపోయింది. దాదాపు లక్ష మంది వరకూ వాహనాల్లో వెళ్లినట్లు అంచనా వేస్తుండగా.. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దేందుకు యత్నించారు.






## ఇరాన్‌పై ప్రతీకార దాడులు

ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. ఆ నగరంలో అతిపెద్ద సైనిక శిబిరంతో పాటు పలు అణు కేంద్రాలు ఉన్నాయి. మరోవైపు ఇరాన్ తమ గగనతల రక్షణ వ్యవస్థను యాక్టివేట్ చేసినట్లు అక్కడి అధికారిక మీడియా ఐఆర్ఎన్ఏ వెల్లడించింది. అలాగే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సైతం సిద్ధం చేసింది. గుర్తు తెలియని మినీ డ్రోన్లను ధ్వంసం చేయడానికి ఈ చర్య తీసుకొన్నట్లు ఓ ప్రభుత్వ అధికారిని ఉటంకిస్తూ ఇరాన్ మీడియా ఐఆర్ఐబీ వెల్లడించింది. సిరియాలోని తమ రాయబార కార్యాలయంపై ఇటీవల జరిగిన గగనతల దాడి ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ భావిస్తోంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు సైనికాధికారులు మృతి చెందారు. దానికి ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన ఇరాన్.. శనివారం ఏకంగా 170 డ్రోన్లు, 30కి పైగా క్రూజ్, 120కి పైగా బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్' పేరుతో విడతల వారీగా డ్రోన్లను ప్రయోగించింది. తర్వాత సైనిక స్థావరాలే లక్ష్యంగా క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసింది. దీంతో అప్రమత్తమైన ఇజ్రాయెల్.. ఇరాక్ గగనతలం మీదుగా వస్తున్న డ్రోన్లను బహుళ అంచెల రక్షణ వ్యవస్థతో కూల్చివేసింది. క్రూజ్ క్షిపణులనూ విజయవంతంగా అడ్డుకుంది. 'ఆపరేషన్ ట్రూ ప్రామిస్'లో ఇరాన్‌తో పాటు.. ఆ దేశానికి మద్దతిస్తున్న లెబనాన్, సిరియా, ఇరాక్‌లోని మిలిటెంట్ సంస్థలూ పాల్గొన్నాయి. ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, రాకెట్ల వర్షం కురిపించాయి. వాటన్నిటినీ అమెరికా సహకారంతో టెల్ అవీవ్ సమర్థంగా తిప్పికొట్టింది. అప్పటి నుంచి ఇరాన్‌పై ప్రతీకారం తప్పదని ఇజ్రాయెల్ హెచ్చరిస్తూ వచ్చింది. అమెరికా సహా ప్రపంచ దేశాలు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినప్పటికీ.. టెల్ అవీవ్ మాత్రం తన ప్రణాళికలను అమలు చేసింది! తాజా పరిణామాలు పశ్చిమాసియా ప్రాంతాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.



## తెలంగానలో భారీగా నామినేషన్లు

### ఆయా ప్రాంతాల్లో అభ్యర్థుల దాఖలు

సికింద్రాబాద్ భాజపా అభ్యర్థిగా కిషన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం భాజపా అభ్యర్థి వినోద్‌రావు, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ, భారాస అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, నిజామాబాద్ భారాస అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్, భువనగిరి సీపీఎం అభ్యర్థిగా ఎండీ జహంగీర్, భాజపా అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా వంశీ చంద్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం నిజామాబాద్ భాజపా అభ్యర్థి అర్వింద్ మీడియాతో మాట్లాడారు. ఎంపీగా మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. మోడీ మరోమారు ప్రధాని కావడం ఖాయమని అన్నారు. ప్రజలు మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో అన్ని పార్టీల కంటే భాజపా ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, భాజపా మధ్యే పోటీ అని, భారాసకు డిపాజిట్లు కూడా దక్కవని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.



# పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వేసిన కొప్పుల ఈశ్వర్



బాను ప్రసాద రావు మాట్లాడుతూ....

కాంగ్రెస్ అభ్యర్థి వంశి కి ఇక్కడి డి83, 86 కెనాల్ నీళ్ళు ఎక్కడికి వెళ్తాయో తెలుసా?

వంశి గెలిస్తే మరుసటి రోజు నుండే పెద్దపల్లి లో కనిపించడు. కుబేరుడు వివేకా పెద్దపల్లిలో ఒక్క ఫ్యాక్టరీ ఐనా పెట్టిండా? అని ప్రశ్నించారు.

### 'ప్రజలకు తలవంచుతం' కానీ శత్రువుకు తల వంచము

### పెద్దపల్లి కి వివేక్ కుటుంబం చేసింది ఏమీ లేదు

### కొప్పుల ఈశ్వర్

**పెద్దపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బిఆర్ఎస్. పార్టీ అభ్యర్థిగా నామినేషన్ లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, కలెక్టర్ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే లు దుర్గం చిన్నయ్య, కోరుకంటి చందర్, దాసరి మనోహర్ రెడ్డి, తో కలిసి కొప్పుల ఈశ్వర్ (రెండు సెట్ లు) దాఖలు చేసినారు. అనంతరం రోడ్ షో కార్యక్రమంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్, జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, దాసరి ఉషా పాల్గొన్నారు.

**కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ....**

కోటి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్ళు ఇచ్చిన ప్రభుత్వం బీ ఆర్ ఎస్,కాంగ్రెస్ వచ్చింది అన్ని ఆగినయ్,బీ ఆర్ ఎస్ పాలనలో ప్రతి గ్రామం సస్యశ్యామలం అయింది,

రైతులకు కాంగ్రెస్ చేసిన అన్యాయాన్ని తెలుపుతూ ప్రతి గ్రామం నుండి పోస్ట్ కార్డు ఉద్యమం చేపడతాం,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం,బీ ఆర్ ఎస్ రైతు పక్షపాతి ప్రభుత్వం,తొక్కుతం, మానవ బాంబు ఐతం, పేగులు మెడల వేసుకుంటం అనే మాటలు సిఎం స్థాయి నాయకుడు అనవచ్చా,ముఖ్యమంత్రే ఇలాంటి మాటలు మాట్లాడటం దారుణం అని,ధర్మారం లో మాధవరావు అనే కార్యకర్త మీద దాడులు చేసింది కాంగ్రెస్సే కేసులు పెట్టింది కాంగ్రెస్సే, ఇలాంటి దౌర్జన్యాలు అరికట్ట డానికి బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావాలి. ప్రతి గ్రామంలో బీ ఆర్ ఎస్ శ్రేణులపై దాడులు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు, పెద్దపల్లి ఎంపిగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తా, సింగరేణి కర్మికునిగా కార్మికుల కష్టాలు నాకు తెలుసు, వలస నాయకులకు కార్మికుల కష్టాలు తెలియవు, కార్మికుల హక్కుల ప్రతి ఒక్కటి నెరవేరుస్తా,



ప్రజలకు తల వంచుతం కానీ శత్రువుకు తల వంచము అని కొప్పుల ఈశ్వర్ అన్నారు.

**దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ....**

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ను గెలిపించుకోవాలి, ఇది ప్రతి కార్యకర్త బాధ్యత, బీఆర్ఎస్ గెలిస్తే తెలంగాణ అస్తిత్వం నిలబడుతుంది. కాంగ్రెస్ చేసిన 420 వాగ్దానాలు నెరవేర్చలేదు, కాంగ్రెస్ ను ప్రశ్నించే ఒకే ఒక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.

**బాల్క సుమన్ మాట్లాడుతూ....**

అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ,రైతులను అరగోస పెడుతుంది కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి డిల్లీకి సంచులు మోసుకుంటుపోతుండు, తప్ప ప్రజల కష్టాలు పట్టడం లేదు,కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు బీ ఆర్ ఎస్ కార్యకర్తలే వివరించాలి.కాంగ్రెస్ పార్టీ కి ఈ ఎన్నికల్లో సురుకు పెట్టాలి. గ్రామాల్లో రైతులు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారు, ఉద్యమంలో పాల్గొన్న నాయకుడు కొప్పుల ఈశ్వర్, ఉద్యమ సమయంలో వందల కేసులు కొప్పుల ఈశ్వర్ మీద ఉన్నాయి,కాంగ్రెస్ బిజేపీ అభ్యర్థులు స్థానికులు కారు, కొప్పుల ఈశ్వర్ ఇక్కడే పుట్టాడు. ఇక్కడే కార్మిక నాయకునిగా మాజీ ఎమ్మెల్యే గా మంత్రిగా పనిచేశాడు. అలాంటి కొప్పుల ఈశ్వర్ కు బిజెపి, కాంగ్రెస్ పోటీనే కాదు. వందల కేసులు ఒక దిక్కు, వందల కోట్లు మరొదిక్కు,వేల కోట్లున్న వినోద్ కుమారుడు వంశి ఎస్సీ రిజర్వేషన్ లో పోటీ చేయడం ఎందుకు? జనరల్ లో పోటీ చేయచ్చు కదా, పెద్దపల్లి కి వివేక్ కుటుంబం చేసింది ఏమీ లేదు.పూటకో పార్టీ మరేదీ వివేక్ కుటుంబం,వివేక్ కాంగ్రెస్ లోనే ఉంటారా అనేది ప్రమాణం చేయాలి,సామాన్యుడు ఈశ్వర్ వైపు వుంటారా, కోటీశ్వరుడు వంశి వైపు ఉంటారా,జూన్ 4 న పెద్దపల్లి ఎంపిగా కొప్పుల ఈశ్వర్ గెలవడం ఖాయం అని అన్నారు.



## కారు ఢీకొని కానిస్టేబుల్ మృతి

**హైదరాబాద్,ఏప్రిల్19 (ప్రజామంటలు):** బైక్‌ను కారు ఢీకొన్న సంఘటనలో ఓ కానిస్టుబుల్ మృతి చెందాడు. భార్య, పిల్లలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సూరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ధనుంజయ భార్య, పిల్లలతో కలిసి బైక్‌పై వెళ్తున్నాడు. పోచారంలో ఎదురుగా వస్తున్న కారు ఢీ కొనడంతో ధనుంజయ అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి బార్య, పిల్లలు గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను దవాఖానకు తలరించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దమ్ముంటే రాజీనామా చేసి రావాలి

### కడియంశ్రీహరికి రాజయ్య సవాల్



**వరంగల్,ఏప్రిల్19 (ప్రజామంటలు):** ఓరుగల్లులో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. స్టేషన్ ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మరోసారి శివమెత్తారు. తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరి పై నిప్పులు చెరిగారు. మీసం మెలేసి తొడగొట్టిన రాజయ్య కడియం శ్రీహరిని భూస్థాపితం చేసే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. దమ్ముంటే తన పదవికి రాజీనామా చేసి తనతో పోటీకి దిగాలని సవాల్ విసిరారు.. ఒకవైపు మాటల తూటాలు మరోవైపు తనదైన శైలిలో స్టెప్పులేసి గులాబీ శ్రేణుల్లో జోష్ నింపారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈల కొట్టి స్టెప్పులేసిన రాజయ్య.. కేసీఆర్ పాటకు తనదైన శైలిలో డ్యాన్స్ చేసి, బిఆర్ఎస్ కార్యకర్తల్లో జోష్ నింపారు. రాజయ్యతో పాటు, అక్కడే ఉన్న నేతలు సైతం స్టెప్పులు వేశారు. బీఆర్ఎస్ పార్టీలోకి రీ–ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఫుల్ జోష్‌లో ఉన్న తాటికొండ రాజయ్య ఇప్పుడు ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో స్టార్ క్యాంపెనర్‌గా మారారు. తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి కడియం శ్రీహరిపై రాజయ్య రంకెలేస్తున్నారు. ఈ మేరకు తొడగొట్టి సవాల్ విసిరిన మాజీ ఎమ్మెల్యే.. నమ్మకద్రోహం చేసిన కడియం అంతుచూస్తా.. నిన్ను భూ స్థాపితం చేయడమే నా లక్ష్యం అని అన్నారు. కడియంకు నిజాయితీ ఉంటే రాజీనామా చేసి రా చూసు కుందాం అని మీసం మెలేసి సవాల్ విసిరారు.తెలుగు రాష్ట్రాల్లో అంతా మన ఇద్దరి కోసమే ఎదురు చూస్తున్నారు. దమ్ముంటే రా అని సవాల్ విసిరారు. నాకు నేనుగా.. రాజకీయ ఆత్మహత్య చేసుకునేలా చేసిన దుర్మార్గుడు కడియం నిన్ను వదిలే ప్రసక్తే లేదు. రేవంత్ రెడ్డి అభయహస్తం అంటున్నాడు.. కానీ కడియం శ్రీహరి లాంటి భస్మాసురుడు పక్కన చేరాడు జాగ్రత్త. నాకున్న పని కేవలం నున్ని తొక్కుడే. దళిత ద్రోహి.. కల్నాయక్, నమ్మకద్రోహి.. డిక్టేటర్.. గుంటనక్క.. కడియం శ్రీహరి' అంటూ నిప్పులు చెరిగారు. రాజయ్య మాటల తూటాలు పక్క దేశం పాకిస్థాన్ వరకు వెళ్తున్నాయి. కడియం శ్రీహరిని ఇక్కడ తొక్కితే పాకిస్తాన్‌లో తేలాలని ధ్వజమెత్తారు. తెలుగు రాష్ట్రాలు మన గురించి చూస్తున్నాయని, ఇద్దరం పోటిచేసి చేసి తేల్చుకుందాం రా అని సవాల్ విసిరారు.

## అబద్ధాలతో పోటీపడుతున్న కాంగ్రెస్

### రైతురుణమాఫీపై భట్టి వ్యాఖ్యలపై హరీష్ రావు ఖండన



**హైదరాబాద్, ఏప్రిల్ 19 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పాలనలో అబద్ధాల పోటీ కొనసాగుతోందని బిఆర్ఎస్ అగ్రనేత, సిద్దిపేట ఎంఎల్ఎ టి.హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై సిఎం, డిప్యూటీ సిఎం పోటీపడి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు, నూరు అబద్ధాలతో సమానమని మరోసారి నిరూపితమైందని వ్యాఖ్యానించారు. అబద్ధాల్లో సిఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క పోటీ పడుతున్నారన్నారు. నిరుద్యోగ భృతిపై కాంగ్రెస్ పార్టీ ఎలాంటి హామీ ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో ప్రకటించి అభాసుపాలైన భట్టి.. తాజాగా రుణమాఫీపై కూడా నాలుక మడత పెట్టారని పేర్కొన్నారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క చెప్పడం 70 లక్షల మంది రైతులను ఘోరంగా వంచించడమే అని మండిపడ్డారు. డిసెంబర్ 9నే 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడి హోదాలో చెప్పడమే గాక, ముఖ్యమంత్రిగా మొదటి సంతకం రుణమాఫీపైనే అని చెప్పిన విషయం భట్టికి తెలియనట్టు నటించడం హాస్యాస్పదం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఏరు దాటే దాకా ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్నట్లు ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి అని విమర్శించారు. ఎన్నికల ముందు హామీల వర్షం గుప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ, అయిపోయాక మొండి చేయి చూపిస్తున్నదని పేర్కొన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పక బుద్ధి చెబుతారని అన్నారు. నిన్న నిరుద్యోగ భృతిపై ఎగవేత ? నేడు రైతు రుణ మాఫీపై దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ నేతల మోసాలకు ఇవిగో సాక్ష్యాలు అంటూ హరీశ్‌రావు ఎక్స్‌లో వీడియోను పోస్టు చేశారు.

## రాముడిపేరుతో రాజకీయాలు మానండి

### బిజెపి నేతలకు జూపల్లి చురకలు

**మహబూబ్‌నగర్,ఏప్రిల్19 (ప్రజామంటలు):** దేశంలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా శ్రీరాముడి పేరుతో మోసం చేస్తూ ఓట్ల కోసం వస్తున్న పార్టీలను, నాయకులను గుర్తించి వారితో అప్రమత్తంగా ఉండాలని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బిజెపి నేతలు రాముడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు. హామీలను నెరవేర్చే దమ్ము కేవలం కాంగ్రెస్‌కు మా÷–తరమే ఉందన్నారు. ఈ సందరబంగా ఆయన నాగర్‌కర్నూలు పరిధిలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను అధికసంఖ్యలో గెలిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని అన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేసీఆర్‌ను తిట్టి, లోక్‌సభ ఎన్నికల్లో భారాసలో చేరి ఆయన్ను పొగుడుతూ పోటీ చేస్తున్నారని విమర్శించారు. భారాస ఎంపీగా ఉన్న రాములు భాజపాలో చేరి కుమారుడిని ఆ పార్టీ ఎంపీగా పోటీ చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. సుమారు 30ఏళ్ల పాటు కాంగ్రెస్‌పార్టీలోనే ఉంటూ సేవలు అందిస్తున్న మల్లురవిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు పూర్తవగానే ఇందిరమ్మ కమిటీలువేసి గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడతామని తెలిపారు.

## సెర్ఫ్ ఉద్యోగులకు హైకోర్టులో ఊరట

### అందిరినీ విధుల్లోకి తీసుకోవాలని కోర్టు ఆదేశం



**హైదరాబాద్,ఏప్రిల్19 (ప్రజామంటలు):** ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే అభియోగాలతో సిద్దిపేటకు చెందిన 106 మంది ఐకేపీ, డీఆర్డీఏ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురి కాగా వారికి తెలంగాణ హైకోర్టులో వారికి ఊరట లభించింది. ఈసీ విధించిన సస్పెన్షన్ ను ఉద్యోగులు హైకోర్టులో సవాల్ చేయగా.. అందరినీ తిరిగి వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానం శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఎన్నికల కోడ్ నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి సమావేశంలో ఉపాధి హామీ, సెర్ఫ్ ఉద్యోగులు పాల్గొన్నారనే అభియోగాలతో ఈసీ ఆదేశాల నేపథ్యంలో కలెక్టర్ ఒకే రోజు 106 మందిపై సస్పెన్షన్ వేటు వేయగా.. ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఈసీ నిర్ణయంపై స్టే విధించిన హైకోర్టు.. తదుపరి విచారణను జూన్ 18కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 7న సిద్దిపేటలోని రెడ్డి సంక్షేమ భవన్ లో ఉపాధి హామీ, సెర్ఫ్ ఉద్యోగులతో మెదక్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, సుడా మాజీ ఛైర్మన్ రవీందర్ రెడ్డి, మరికొందరు నాయకులు సమావేశం నిర్వహించారు. ఇది బహిర్గతం కావడంతో వెంకట్రామిరెడ్డి, రవీందర్ రెడ్డిపై కేసు నమోదైంది. అయితే, ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో.. ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ సభల్లో పాల్గొనడంపై ఎన్నికల కమిషన్, సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈసీ ఆదేశాలతో కలెక్టర్ మను చౌదరి ఆ ఉద్యోగులపై శాఖా పరమైన చర్యలు చేపట్టారు. సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులను సీసీ టీవీ ఆధారంగా గుర్తించారు. మొత్తం 106 మంది ఉద్యోగులను సస్పెండ్ చేయగా.. వారిలో 38 మంది సెర్ఫ్ ఉద్యోగులు, 68 మంది ఉపాధి హామీ ఉద్యోగులు ఉన్నారు. వీరు ఈ నిర్ణయాన్ని హైకోర్టులో సవాల్ చేయగా తాజాగా ఊరట లభించింది.

## పదేళ్లుగా ప్రజలను మోసం చేసిన కెసిఆర్

### తెలంగాణను గాడిన పెడుతున్న రేవంత్ రెడ్డి - ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్19 (ప్రజామంటలు):** కేసీఆర్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు పదేండ్లు మోసపోయారని భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పుల పాలైన తెలంగాణను గాడిన పెడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ కు కరెక్ట్?మొగుడు రేవంత్ రెడ్డేనని అన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో 15 ఎంపీ సీట్లు గెలిచి కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మునుగోడు ప్రజలు ఉపఎన్నికల్లో కేసీఆర్?ను మూడు నెలలు నిద్రపోనిలేదని, ఇప్పుడు కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని కేసీఆర్ అంటున్నారని, ఆయన బాత్రూంలో పడినంత ఈజీగా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోదని ఎద్దేవా చేశారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండోరోజూ నామినేషన్ల పర్వం

### నిజామాబాద్‌లో బాజిరెడ్డి, పెద్దపల్లిలో వంశీ దాఖలు



**హైదరాబాద్,ఏప్రిల్19(ప్రజామంటలు):** తెలంగాణలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి రాజీవ్ గాంధీ హనుమంతుకు రెండు సెట్ల నామినేషన్లు అందించారు. బాజిరెడ్డి వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే, డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, గణెళిష్ గుప్తా, నిజామాబాద్, జగిత్యాల జడ్పీ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ పసందర్భంగా బిఆర్ఎస్ మాత్రమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. అలాగే పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ నామినేశన్ వేశారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

# రైతాంగ సమస్యలపై స్పష్టత లేని పార్టీలు !

తొలిదశ ఎన్నికలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. అయితే సమస్యలపై చర్చించాల్సిన నేతలు పరస్పర విమర్శలతో ప్రజలను మభ్య పెటటే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రధానంగా దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో అధికార బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కప్పదాటు వ్యవహారంతో ఉన్నాయి. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి కూడా మసిపూసి మారేడుకాయ చేస్తోంది. పదేళ్ల బిజెపి పాలనలో ఉన్న సమస్యలను చర్చించకుండా సెంటిమెంట్ రాజకీయాలకు పాల్పడుతోంది. విపక్ష కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలో ముందుకు రావడం లేదు. ఎంతసేపు మోడీని విమర్శించడం తప్ప మరో ఎజెండా లేకుండా పోయింది. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా మనం ఎక్కడ, ఎందుకు వెనకబడ్డామో చర్చించడం లేదు. కేవలం అధికారం కోసం తాయిలాలు ప్రకటించడం, ప్రజలను మభ్య పెట్టడం, డబ్బుల పందేరం చేయడం, నగదు బదలీ పథకాలను చేపట్టడం ద్వారా దేశ, రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతోంది. దీని గురించి ఏ రాజకీయ నాయకుడికి కూడా చీమకుట్టి నట్లుగా లేదు. విద్య,వైద్యం అందని ద్రాక్షగా మారింది. ధరలు మోత మోగిస్తున్నాయి. ఇలాంటి సందర్భంలో సార్వత్రిక ఎన్నికల్లో చర్చ చేయడం లేదు. భారతీయ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయమే అత్యంత కీలకం. వ్యవసాయంలో ఎగుమతి,దిగుమతుల విధాన సరిగా లేదన్న వాదన ఉంది. ఇబ్బడిముబ్బడిగా దిగుమతు లుకూడా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దేశంలో పండుతున్న పంటలకు డిమాండ్ ఉన్నా సమగ్ర ఎగుమతుల విధానం లేకపోవడం..పంటలను సకాలంలొ కొనుగోలు చేసేలా పటిష్ట విధానం నేటికీ లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.



కోతలు మొదలయ్యిన దగ్గర నుంచి అన్నదాతల కష్టాలు మొదలవుతున్నాయి. పంటలు రాగానే అమ్మడం కోసం రైతులు పడుతున్న యాతన అంతాఇంతా కాదు. మన దేశం నుంచి ఎగుమతి చేసే విధానం రావాలని, దేశాన్ని పంట కాలనీలుగా విభజించాలని, పంటల మార్పిడి విధానం పాటించాలని, జాతీయ అంశంగా వ్యవసాయాన్ని ముందుకు తసీఉకుని వెళ్లాలని నిపుణులు, మేధావులు సూచిస్తున్నారు. వ్యవసాయం, నీటి వినియోగంపై బాగా మాట్లాడుతున్న నేతలకు దీనిపై స్పష్టమైన విధానం లేకపోవడం వల్ల 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో కూడా ఇంకా సాగునీటికి, విద్యుత్‌కు, పంటల ఉత్పత్తి, ఎగుమతులకు సంబంధించి సమస్యలు ఎదర్కోవాల్సి వస్తోంది. దేశంలో 70 వేల టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. అయినా ముప్పావు నీళ్లు ఏటా సముద్రంలో కలిసి పోతున్నాయి. 40 కోట్ల ఎకరాలు సాగవుతున్నాయని అనుకున్నా.. ఇంకా 30 వేల టీఎంసీల నీరు మిగులు ఉంటుంది. ఈ విషయాలు ఎవరు చెప్పినా ప్రధాని మోదీ పట్టించుకోవడం లేదని అర్థం అవుతోంది. మీడియా వార్తలకు ప్రాధాన్యం లేకుండా పోయింది. సలహాలను తీసుకునే స్థితిలో మోడీ లేరు. బీజేపీ ఏకపక్ష..నిరంకుశ రాజకీయాల కారణంగా వ్యవసయా రంగం పురోగమించడం లేదన్నది ముమ్మాటికి నిజం. జాతీయ వ్యవసాయ విధానం అమలయితేనే .. రైతులు కష్టాల నుంచి గట్టెక్కుతారు. బీజేపీ ఇప్పటికే 'ఒకే దేశం.. ఒకే విధానం' పేరిట అడుగులు వేస్తోంది. అయితే ఒకే దేశంలో వ్యయసాయం మాత్రం ఒక్కలా లేదు. అనేక కష్టనష్టాలు ఉన్నాయి. ఇవేవీ చర్చించడం లేదు. బిజెపి విధానాలను వ్యతిరేకించే పార్టీలతో పాటు సమస్యలను ఎదుర్కొంటున్న రైతులను కూడా సమీకరించడం ద్వారా సమస్యలను ఎజెండగా చేయడంలో అందరూ విఫల అయ్యారు. రైతులను చైతన్యం చేయాలి. ఎగుమతిదిగుమతులపై స్పష్టమైన విధానం ప్రకటించాలి. సమాజంలో అట్టడుగున ఉన్న దళితులు, ఆదివాసీలు, బడుగు బలహీనవర్గాలవారు ఇతర కులాలతో పాటు సమానంగా అభివృద్ధి కావడం లక్ష్యంగా ముందుకు సాగాలి. ఇదంతా కూడా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పురోగమిస్తేనే సాధ్యం అవుతుంది. అది కేవలం వ్యవసాయాభివృద్ధి ద్వారా మాత్రమే సాకారం కాగలదు. అంటరాని తనం, కుల వివక్ష అంతం కావాలంటే గ్రామాలు ఆర్థికంగా బలపడాలి. ప్రతి ఒక్కరికి చేతినిండా పనిదొరకాలి.రాయితీలు కల్పించడం మాత్రమే పరిష్కారం కాదు. శ్రామికులకు, ఆరుగాలం కష్టపడ్డ అన్నదాతలకు శ్రమకు తగిన ప్రతిఫలం దక్కడం లేదు. వారి కష్టఫలితం వారికి దక్కితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి. అదే విధంగా కార్మికు లకు కనీస వేతనం 18వేలు చెల్లించడం తోపాటు, కార్మిక చట్టాలను పటిష్టపర్చడం అవసరం.అప్పుడో ఇప్పుడో నష్ట పరిహారం లేదా సబ్సిడీ ఇవ్వడం కాకుండా పంట పండించడానికి చేసిన ఖర్చుకు 50 శాతం అదనంగా ధర రైతుకు చెల్లించేలా చట్టం చేయాలి. కౌలురైతులు, ఉద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపట్ల ప్రత్యామ్నాయ కార్యక్రమం స్పష్టమైన డిమాండ్లు రూపొందించాలి. బిజెపి లాంటి రాజకీయ పార్టీ స్పష్టమైన విధానం ప్రకటించడంలో విఫలం అయ్యింది. ఇందుకు రైతుల ఆందోళనలే కారణంగా చెప్పుకోవాలి. సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించకపోవడానికి మోడీ ఒంటెద్దు పోకడలే కారణం. విమర్శలను సహించడం లేదు. సలహాలు స్వీకరించడం లేదు. దీంతో దేశంలో ప్రధాన రంగాలు కుదేలవుతున్నాయి. ఈ అంశాలను చర్చించి ముందుకు వెళ్లే సాహసం మోడీ చేస్తారన్న గ్యారెంటీ కూడా కనిపించడం లేదు. విపక్షాలు కూడా దేశం కోసం స్పష్టమైన విధానాలతో ముందుకు రావడం లేదు. ప్రజలను కదిలించగలిగే కార్యక్రమాలను వారు చేపట్టలేకపోతున్నారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు ప్రజలు ఓడిపోక తప్పదు.

# పోరాట యోధుడు కోసూరి అమర్నాథ్

ఏప్రిల్ 20...అమర్నాథ్ తృతీయ వర్ధంతి

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**




ఆయన ఒక పోరాట యోధుడు. కార్మిక ఉద్యమ కారుడు. సీనియర్ పాత్రికేయుడు. సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఉద్యమనేత, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు. రాజ్యాంగం, కోర్టులు, చట్ట సభలు, రాజకీయ ఘటనలు, సినిమాలు, ట్రేడ్ యూనియన్ ఉద్యమం వంటి అంశాలలో ఆయన ఒక విజ్ఞాన సర్వస్వం.

పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండలం మాముదూరు గ్రామంలో రైతు కుటుంబంలో కోసూరి సీతారామరాజు, సుభద్రమ్మ దంపతులకు 1952 సెప్టెంబర్ 15 న అమర్నాథ్ జన్మించారు. అమర్నాథ్ ప్రాథమిక విద్యాభ్యాసం మాముదూరు లో, ఎస్.ఎస్.ఎల్.సి. పొల మూరు హైస్కూల్ లో జరిగిం ది. భీమవరంలో పియుసి పూర్తి చేశారు. అమర్నాథ్ చిన్నతనంలోనే ఇంగ్లీష్ భాషలో గట్టి పట్టు సాధించారు.
ఆయన సోదరులు ఆర్టీసీలో, రైల్వేలో ఉద్యోగాలు చేస్తూ ఏ.ఐ.టి.యు.సి. అనుబంధ కార్మిక సంఘాలలో క్రియాశీల నేతలుగా పని చేయగా, వారి ప్రభావంతో అమర్నాథ్ బాల్యంలోనే వామపక్ష భావ జాలంతో మమేకం అయినారు. బాల్యం నుండే బ్లిట్జ్ పత్రికను క్రమం తప్పకుండా చదివే అలవాటు చేసుకుని, ఆ పత్రికలో "వక్స్ పాపులీ" కాలమ్ కు ఆరోజుల్లోనే రాస్తుండేవారు. ఇంగ్లీష్ లో వచ్చిన మార్కుల ఆధారంగాఆయన 1972 ప్రాంతంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు ఎంపికయ్యారు. 4ష్ట జుఖుస్త్రవ = ఖ ఖతీఅఎశ్రీవ పదేళ్లపాటు న్యూఢిల్లీలో యు.పి.ఎస్.సి.కేంద్ర కార్యాలయం లో ఉద్యోగం చేశారు. ఆయనకు భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ అగ్ర నేతలతో మంచి పరిచయాలు ఏర్పడ్డాయి.. సి.పి.ఐ. కేంద్రకార్యాలయం అజయ్ భవన్ తోనూ,ఏ.ఐ.టి.యు.సి. కేంద్రంతోనూ సంబంధాలు ఉండటంతో ఆయనకు కార్మికోద్యమంతో మంచి సాన్నిహిత్యం ఏర్పడింది. కాని ఆరోగ్య కారణాలతో ఆయన ఉద్యోగాన్ని విడిచి ఆంధ్ర ప్రదేశ్ కు తిరిగి వచ్చారు.

1984 లో హైదరాబాద్ లో ఆంధ్ర భూమి లో సబ్ ఎడిటర్ గా చేరారు. విశాఖ పట్టణం, రాజమండ్రి, విజయవాడ కేంద్రాల్లో చీఫ్ సబ్ ఎడిటర్ గా, న్యూస్ ఎడిటర్ గా పనిచేశారు. హైదరాబాద్ లోనే 2010 ప్రాంతంలో న్యూస్ ఎడిటర్ గా పదవీ విరమణ చేశారు. తర్వాత ఎన్.ఎస్.ఎస్. వార్తా సంస్థకు కొంతకాలం పని చేశారు. కొన్నాళ్ళు ప్రజాతంత్ర వార పత్రికకు కూడా వ్యాసాలు రాశారు.

ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షునిగా సేవలు అందించారు. ఐ.జే.యు.జాతీయ కార్యవర్గ సభ్యునిగా, జాతీయ కార్యదర్శిగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ అకాడమీ పాలక మండలి సభ్యునిగా రెండు సార్లు నియమితులు కాగా, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు రెండుసార్లు సభ్యునిగా ఎన్నికయ్యారు. పాత్రికేయులపై దాడులు – వారి భద్రతకు సంబంధించి ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటుచే సిన సబ్ కమిటీకి చైర్మన్ గా పలు చోట్లకు వెళ్ళి, నివేదికలు సమర్పిం చారు. పాత్రికేయుల పై దాడులు జరిగినా, పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లినదని భావించినా పిలవని పేరంట మైనా, వెంటనే స్పందించిన కార్యశీలిగా గుర్తింపు పొందారు. ప్రెస్ కౌన్సిల్ కు ఫిర్యాదులు చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని పెద్ద పోరాటం



సాగించేవారు. కొన్నేళ్లుగా అధిక టీవీ న్యూస్ చానెళ్లలో అనుభవం గల విశ్లేషకునిగా పాల్గొన్నారు.
ఐ.జే.యు.ప్రచురిస్తున్న "స్క్రైబ్స్ న్యూస్" ఆంగ్ల మాస పత్రిక సంపాదకునిగా పని చేశారు. గత పాతికేళ్ళుగా విరామం లేకుండా ఏ.పి.యు.డబ్ల్యు.జే, ఐ.జే.యు, సంబంధించి నివేదికలు, పత్రాలు, తీర్మానాలు, వేజ్ బోర్డుకు వినతి పత్రాలు తయారు చేయడంలో అమర్నాథ్ కీలకపాత్ర పోషించారు.
ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లివచ్చిన అమర్నాథ్ కరోనా బారినపడి, నిమ్స్ ఆసుపత్రిలో చేరి మూడేళ్ల క్రితం ఏప్రిల్ 20న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు

# ఆగని రష్యా దాడులు



రెండు సంవత్సరాలు నుంచి రష్యా, ఉక్రైన్ పోరు కొనసాగుతోంది. రెండిటి లో ఎవరు తగ్గడం లేదు. మేము వాళ్ళ క్షిపణులు కూల్చాం అని పరస్పర దాడులు చేసుకుంటున్నాయే కాని, అవి రెండు దేశ భవిష్యత్, పౌరుల సంక్షేమం ఆలోచించడం లేదు. ఒకసారి ఒకరి దాడి పై చేయి అయితే, మరోసారి ఇంకొకరిది పై చేయిగా ఉంటోంది. మధ్యలో నలిగిపోయేది మాత్రం పౌరులే. రెండు దేశాలు పౌరులను పట్టించుకోవడం లేదు. అవి పేరు, ప్రతిష్టకే ప్రాముఖ్యత ఇస్తున్నాయి. ఏమైనా నగరాలపై దాడి చేయటం రెండిటికి మంచిది కాదు. వాటిని పునర్నిర్మించటం ఎంత వ్యయమో, ఎంత ప్రయాస నో అర్థం కావడం లేదు. ఏదయినా కూల్చడం చాలా సులభమైన పని. నిర్మించడం చాలా కష్టం.ఆ కూలిన భవంతులే కాకుండ ఎంత నష్టము జరిగిందో అంతు చిక్కడం లేదు. కేవలం పౌరులు మరణించారు, చిన్నారులు మరణించారు అని ప్రకటనలు వస్తున్నాయి అంతే కాని నష్టం భారీగానే ఉంటుంది. ఇటీవల రష్యా, ఉక్రైన్ లోని చెర్నివ్ నగరం పై దాడి చేసింది. భారీ నష్టమే జరిగింది. చెర్నివ్ అందమైన ప్రదేశం ఎనిమిది అంతస్తుల భవనం పై రష్యా దాడి చేసింది. ఆ దాడిలో పౌరుల మరణాలే వస్తున్నాయి కాని,మిగతా కుటుంబాలు ఎలా జీవనం సాగిస్తున్నారో, వారి సాధక, బాధకాలు ఎవరికీ తెలుసు. పౌర సంక్షేమమే మా లక్ష్యం అని అటు రష్యా కాని ఇటు ఉక్రైన్ కాని చెప్పటం లేదు. వాటి దృష్టి అంతా ఎంత మేరకు నష్టం జరిగింది అని ఆలోచిస్తున్నాయి కాని దేశ భద్రత గురించి పట్టించుకోవడం లేదు. ఏదో ఒకటి తగ్గాలి. ఇప్పుడు ఉక్రైన్ విషయమే తీసుకుందాం అది 'నాటో '‌లో చేరకపోయి ఉంటే యుద్ధమే వచ్చేది కాదు. దాని భద్రత, రక్షణ రష్యా చూసుకునేది. ఆ విధంగా ఉక్రైన్, రష్యాకు చెప్పి ఉంటే బాగుండేది. ఇప్పుడు అది నాటో లో చేరింది తెలియదు, చేరనిది తెలియదు. కేవలం ప్రకటన మాత్రమే వచ్చింది.అగ్ర దేశం రెండిటిని సమావేశ పరచి సయోధ్య చేసి ఉంటే బాగుండేది. ఒక విధంగా ఉక్రైన్ కు అమెరికా మద్దతు ఇవ్వటం, ఉక్రైన్ చెలరేగడం విశ్వాన్ని భయ కంపితులు చేసింది. అప్పుడైనా ఐక్యరాజ్య సమితి యుద్ధం వలదు అని వారించి ఉంటే సరి పోయేది. ఐక్యరాజ్య సమితి చర్యలు ఫలించక పోవడం, ఉక్రైన్ కు అమెరికా మద్దతు ఇవ్వటం, సహాయ సహకారాలు అందివ్వటం చక చక జరిగిపోయాయి. ఇప్పటికే రెండు దేశాలలో తీవ్ర నష్టం జరిగింది. ఉక్రైన్ చిన్న దేశం అయినా రాజకీ రావడం మేలు. అలాగే రష్యా పెద్ద మనసు చేసుకుని యుద్ధం ఆపితే మేలు. ఈ రెండిటిని కలపడానికి భారత్ సిద్ధంగా ఉంది. ఇది జటిలమైన సమస్య అయినా రెండు ఒకే సారి సంసిద్దత తెలియ చేయాలి. పౌరుషాలు, పట్టింపులకు పోకూడదు. మాదే పై చేయి అని ప్రకటనలు చేయరాదు.అప్పుడే రాజీ కి మార్గం సగమం అవుతుంది. అమెరికా కూడ శాంతికి ప్రయత్నం చేయాలి. ఇక దాడులు చేసుకోము అని రెండు దేశాలు ఒక శాంతి వాతావరణం లో ప్రకటనలు చేయాలి. ఒకరి పై ఒకరు దాడులు చేయకుంటే యుద్ధం సద్దు మునిగినట్లే. ఇక్కడ ఇవి రెండు నైతికత, చిత్తశుద్ధి ప్రదర్శించాలి. దాడులు, ప్రతి దాడులు చేసుకుంటూ పోతే అసలు ప్రజలు హర్షించరు. ఇప్పటికే అందమైన నగరాలు, వివిధ ఉద్యాన వనాలు శిదిల రూపంలో దర్శనమిస్తున్నాయి. రష్యా మౌనంగా ఉందని ఉక్రైన్, ఉక్రైన్ మౌనంగా ఉందని రష్యా దాడులు చేయరాదు.యుద్ధం ఆగాలి అంటే ఇక మేము దాడులు చేసుకోము అని ప్రకటన చేయాలి. అప్పుడే శాంతి పరిఢ విల్లుతుంది. ఇక ఎంత యుద్ధం చేసిన ఇంతే కదా ఏమైనా ఫలితం వచ్చిందా ఎక్కడ చూసినా మోడు వారిన భవంతులు, శవాలు, ఆర్త నాదాలు ఇవే కనపడుతున్నాయి. ఇక దాడులు అపక పోతే మాత్రం యుద్ధం ఎన్నేళ్ళు అయినా కొనసాగుతూనే ఉంటుంది.
ఇది విశ్వానికి మంచిది కాదు. వీటి యుద్ధం చూసే ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం ముదిరింది. శాంతికి ప్రయత్నం చేసి ఉంటే అవి కూడ శాంతి మార్గంలో పయనించి ఉండేవి. యుద్ధం ఒక దేశానికి ప్రేరణ కాకూడదు.యుద్ధం ఆగిపోవడం, శాంతి కోరుకోవడం, చర్చల ద్వారా సమస్య పరిష్కరించు కోవడం దేశాలకు ఆదర్శం కావాలి. కనుక యే దేశం మరొక దేశం పై దాడులు చేయకపోవడమే శ్రేయస్కరం. ఇక్కడ దేశాలు భారత్ ను ఆదర్శ0గా తీసుకోవాలి. చైనా, భారత్ ను ఎంత కవ్వించిన, అరుణాచల్ ప్రదేశ్ మాదే అని, అక్కడ పేర్లు పెట్టినా ఎందుకు భారత్ మిన్న కుండిందో తెలుసుకోవాలి. భారత్ యుద్ధం చేయలేక కాదు. పౌరుల సంక్షేమం చూసుకుంటుంది. యుద్ధం వస్తే భారీ నష్టం జరుగుతుంది అని భారత్ కు తెలుసు. అందుకే హెచ్చరించి సంయమనం పాటిస్తుంది. అటువంటి సంయమనం అన్ని దేశాలు అలవర్చుకోవాలి. అప్పుడే ప్రపంచం బాగుంటుంది. దేశాలు సహకరించుకుంటే యుద్ధం అనే మాటే వినపడదు. దాడులు కనపడవు అదే మనం కోరుకోవాలి.

**కనుమ ఎల్లారెడ్డి,**
**అమెరికా,93915 23027.**

## ఇండియా కూటమి బలం ప్రదర్శించేనా ? తొలిదశలో మంచి ప్రభావం చూపేనా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 (ప్రజామంటలు):
ఇండియా కూటమి ఈసారి బలం ప్రదృస్తుందా లేదా అన్న చర్చ సాగుతోంది. మోడీని ఢీకొట్టి అధికారంలోకి వస్తామని అంటున్నా..సర్వేలు, పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఏ మేరకు విజయం సధిస్తుందన్నది ఇప్పుడే చెప్పలేం. తొలిదశ ఎన్నికలు దక్షిణాదిలో జరుగుతున్నాయి. తమిళనాడు, కేరళలో కాంగ్రెస్‌కు మంచి అవకావం ఉందని కూడా సర్వేలు చెబుతు న్నాయి. ఈ క్రమంలో ఆ కూటమి ఏ మేరకు విజయం సాధిస్తుందో చూడాలి. జమిలి ఈ నినాదంతో నేఎన్నికలకు వెళ్లడానికి తొలుత బిజెపి పావులు కదిపినా సాధ్యం కాలేదు. అలా ఎన్నికల్లో ఎక్కువ రాష్ట్రాల్లో గెలిచి.. రాజ్యాంగ సవరణ ద్వారా అధ్యక్ష తరహా పాలనకు తెరతీయాలని భావిస్తోందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగింది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రాంతీయ పార్టీల నేతలు బీజేపీ నినాదానికి అడ్డుకట్ట వేయడమే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలవడానికి పావులు కదిపారు. ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. అయినా తాజా పరిణామాలను గమనిస్తే వారు కూడా ఏమంత బలంగా లేరని తెలుస్తోంది. అయితే కలిసి వచ్చే ఇతర ప్రాంతీయ పార్టీలను కూడా కలుపుకుని వెళదామనుకున్నా కాంగ్రెస్‌కు పెద్దగా అండ దొరకడం లేదు. ఎందుకంటే కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అన్న నినాదంతో అనేక పార్టీలు వెనకంజ వేస్తున్నాయి. అందుకే రాహుల్ కూడా మోడీ వ్యతిరేక నినాదాన్ని ఎత్తుకున్నారు. ఈ మేరకు బీజేపీ యేతర ప్రభుత్వాల సీఎంలతో మంతనాలు జరిపినా పెద్దగా ఫలితం కానలేదు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వంటి నేతలతో చర్చలు జరిపినా కార్యాచరణ కానరాలేదు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ లాంటి వారు భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచేలా యూ టర్న్ తీసుకున్నారు. అయితే కాంగ్రెస్ విపక్ష పార్టీగా విఫలం కావడం కూడా బిజెపికి కలసి వచ్చే అంశం. ఇప్పటికీ ఆయన జాతీయ రాజకీయాల్లో విజయం సాధిస్తామన్న ధీమాతో కాంగ్రెస్ కూటమి నేతలు ఉన్నారు. అయితే ఇదొక్కట సరిపోదు. కేంద్ర విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజలను కూడగట్టడం అంత సులవు కాదు. వారందరిని కూడగట్టాలి. బలహీనులపై దాడులు చేసిన మోతుబరులతో రాజీ కుదిర్చే అధికార యంత్రాంగం తీరు మారి, 'చట్టం తన పని తాను చేసుకునేలా' విధానాల రూపకల్పన జరగాలి. గిరిజనుల ఆవాసాలకు కనీసం రోడ్డు కూడా లేదని రాష్ట్ర ప్రభుత్వ గణాంకాలు ఘోషిస్తున్నాయి. మహిళపై నేరాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి. దళిత, గిరిజన, వెనుక బడిన తరగతులు, మహిళలు, మైనార్టీ తరగతుల సమస్యల పరిష్కారానికి యువ ఉద్యోగులు, ఉపాధ్యాయుల మెడ మీద కత్తిలా వేలాడుతున్న సిపిఎస్ విధానాన్ని చర్చించాలి. పెట్టుబడిదారీ విధానాన్ని అమలు చేస్తున్న ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు ఖజానాను సంపన్నులకు దోచిపెట్టడమేగాక అవినీతిని పెంచి పోషిస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఆదేశిత సంస్కరణలు, జలయజ్ఞం వగైరా అవినీతి అందరికీ తెలిసిందే! అవినీతి రహితంగా ప్రభుత్వ పాలన, పారదర్శకంగా నిర్ణయాలు, పంచాయతీలకు మున్సిపాలిటీలకు నిధులు వంటి అంశాలను ప్రత్యామ్నాయ కార్యక్రమం పేర్కొంది. రాజకీయ అవినీతిని అంతం చేయడం ప్రత్యామ్నాయ శక్తులకే సాధ్యం. ఎన్నికల సంస్కరణలు, ప్రధానంగా దామాషా ఎన్నికల విధానం నేటి అవసరం. మౌలికమైన భూమి సమస్య మొదలు విశ్వ వ్యాపితమైన పర్యావరణ అంశం వరకు అనేక విషయాలపై ప్రత్యామ్నాయ కార్యక్రమం పూర్తిగా సామాన్య పజల కోర్కెలను ప్రతిబింబించేదిగా వుండాలి. సంపన్నుల కొమ్ముకాసే చర్యల వల్ల కొద్దిమంది కోటీశ్వరులవుతున్నారు. కాబట్టి ఈ విధానాలకు ప్రత్యామ్నాయం రావాలి. అది ప్రత్యామ్నాయ రాజకీయ విధానాల ద్వారానే సాధ్యం.

## ఈనెల 22న పెద్దమ్మతల్లి విగ్రహా ప్రతిష్ట జాతరకు అన్ని ఏర్పాట్లు చేసిన ముదిరాజ్ సంఘ సభ్యులు





చిగురుమామిడి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో ఈనెల 22న పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జక్కుల బాబు,గౌరవ అధ్యక్షులు జక్కుల రవిలు శుక్రవారం తెలిపారు. ఈనెల 20న గణపతి పూజ, 21న గణపతి పూజ,వాస్తు పూజ,వాస్తు హెూమం, వాస్తు బలి, 22న పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, యంత్ర శిఖర ప్రతిష్ట, ఆలయ ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయంత్రం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమం ఉంటుందన్నారు. 23న మంగళవారం పెద్దమ్మతల్లికి పెద్ద ఎత్తున బోనాలను ప్రతి గడప నుండి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు బాబు చెప్పారు. 24న బుధవారం జాతర ఓడి బియ్యం పోసుకునుట, జాతరను పెద్ద ఎత్తున జరిపిస్తామని చెప్పారు. ఆలయాన్ని విద్యుత్ బల్బులు పూలమాలతో అందంగా ముస్తాబు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు,చలువ పందిళ్ళుతో నీడను ఏర్పాటు చేశారు.ముదిమణిక్యం గ్రామంలో 5 గుంటల స్థలంలో దాదాపు 40 లక్షల రూపాయలతో అన్ని అంగులతో అద్భుతంగా ఆలయాన్ని నిర్మించారు. ఆలయం పైన గోపురము, రథాలు చాలా అద్భుతంగా చెక్కించారు. భూమి పూజ చేసుకున్న తక్కువ సమయంలోనే ఆలయ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించిన అధ్యక్షుడు జక్కుల బాబును ముదిరాజ్ సంఘం సభ్యులు అభినందించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి ముదిరాజ్ సంఘం సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. పెద్దమ్మ తల్లి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల రవీందర్, కార్యదర్శి జక్కుల మల్లేశం, స్వామి, సమ్మయ్య, వెంకటయ్య, రాజయ్య, చంద్రమౌళి, పరుశు రాములు, కనుకయ్య, వెంకటేశ్వర్లు, నందు, ఆంజనేయులు, జక్కుల మహేష్, రమేష్, వెంకట్, సాయి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జగిత్యాల అర్బన్ ధరూరు గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో బీజేపీ నాయకులు మ్యాదరి అశోక్ ఆధ్వర్యంలో దీక్షా స్వాములకు నిర్వహించిన బిక్ష కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి..

## సీతాఫల్మండిలో వివాహిత మహిళ మిస్సింగ్



సికింద్రాబాద్, ఏప్రిల్ 19 (ప్రజామంటలు): చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వివాహిత మహిళ మిస్సింగ్ అయింది. చిలకలగూడ ఎస్.ఐ. కే. సబిత కథనం ప్రకారం సీతాఫల్మండికి చెందిన సీహెచ్ ఆదర్శ్ చారి తన భార్య ప్రియాంక తో కలసి తిరుపతి వెళ్ళి ఈనెల 17 న తిరిగి ఇంటికి వచ్చాడు. అయితే ఇంట్లో నుంచి తల్లి చింతపట్ల మంజుల (50) ఈనెల 16 న వెళ్ళిపోయినట్లు తెలుసుకొని, తనకు తెలిసిన అన్ని చోట్ల వెతికిన్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దాంతో కుమారుడు సీహెచ్ ఆదర్శ్ చారి చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంజుల ఆచూకీ తెలిసినవారు తమకు 8712661047 నెంబర్ కు ఫోన్ చేయాలని ఎస్.ఐ. సూచించారు.



## వినాయక నగర్ హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్ధి జీవన్ రెడ్డి పూజలు

నిజామాబాదు ఏప్రిల్ 19 (ప్రజామంటలు): నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి శుక్రవారం నిజామాబాద్ అర్బన్ వినాయక నగర్ లోని నల్ల హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ఆంజనేయస్వామికి, లక్ష్మి దేవికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కి ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణం లో నిర్వహించిన యజ్ఞంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అర్చకులు జీవన్ రెడ్డి ని శాలువాతో సన్మానించి, ఆశీర్వచనాలు అందజేశారు.





## భారస ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జెడ్పి చైర్పర్సన్ వసంత

నిజామాబాద్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు): నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్దన్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ , నిజామాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి, బోధన్ మాజి ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి అయేష సుల్తానా ఈ సందర్భంగా జగిత్యాల నుండి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బయలుదేరారు.

## ఎన్నికల నిబంధనను ఉల్లంఘించిన గ్రామపంచాయతీలు

సైదాపూర్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు): పార్లమెంటు ఎన్నికల సమయంలో కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఎటువంటి అనుమతిలేని బహిరంగ సభలు సమావేశాలు కార్యక్రమాలను నిర్వహించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లా ఎన్నికల అధికారి అనుమతితో ప్రభుత్వ రంగ పనులు, పబ్లిక్ గా ప్రచారణ నిబంధనను, అంటే ప్రభుత్వంగా సంస్థ విధులను కార్యక్రమాలను ఎన్నికల సమయంలో జాప్యంగా ఉంచాలని, ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. అంటే ప్రభుత్వ సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, అడ్వర్టైజ్మెంట్స్, రాజకీయపరమైన ఫ్లెక్సీలు, ఇలా పథకాలు ప్రారంభోత్సవాలు వంటి తాత్కారికంగా, ప్రభుత్వం చేపట్టినటువంటి కొన్ని రకాల శిలాఫలకాలను బట్టతో, కవర్ చేయడానికి కొన్ని నిబంధనలు ఎన్నికల వేల నియమించబడ్డాయి. అటువంటి వాటిని సైదాపూర్ మండల గ్రామపంచాయతీలో ఎన్నికల బహిర్గత ప్రచారానికి



నిరాకరించి, గ్రామపంచాయతీలు, ఎన్నికల నిబంధనలు బేఖాతరు చేస్తూ కనిపించినటువంటి, ఎన్నికల మేనిఫెస్టోలో, ప్రభుత్వ శిలాఫలకాలు, ఇప్పటికైనా మండల గ్రామ పంచాయతీలు ఎలక్షన్ నియమ నిబంధనలను పాటించాలని ప్రభుత్వ రంగ కార్యక్రమాలను, బహిర్గత ప్రచారాలను నిలిపివేయాల్సిందిగా సైదాపూర్ మండల, గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## దేవన్నపేటలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



హసన్ పర్తి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): హన్మకొండ జిల్లా హసంపర్తి మండలం 65డివిజన్ పరిదిలోని దేవన్నపేట గ్రామంలో ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు సమావేశం జరిగింది. అందులో భాగంగా మాజీ కార్పొరేటర్ రాజునాయక్ ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షులు, మండలం శాఖ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు ఆత్మ డైరెక్టర్ పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ సమావేశం జరిగింది. మన పార్టీ నాయకులు కెసిఆర్ ఎంపీ అభ్యర్థి గా నియమించిన మన మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా మనము పని చేయాలనీ, మన కెసిఆర్ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలియచేస్తు గడపగడపకు తిరిగి చెప్తూ మనం అందరం కలికట్టుగా పనిచేసి ఎంపీ గా సుధీర్ కుమార్ గెలిపించుకొని కెసిఆర్ కి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు పంజాల భూపాల్, సూరం రణధీర్ రెడ్డి , సూరం వాసుదేవరెడ్డి, చుంచు రవి, పొలపెల్లి రాజు, సుధన్, శ్రీపతి సాంబయ్య, గాడిపెల్లి సతీష్, పోలపెల్లి సదానందం, చిదురాల. మోహన్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

## వాహాన తనిఖీలు

మహదేవ్ పూర్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు): మండల కేంద్రంలోని బొమ్మ పూర్ క్రాస్ వద్ద ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలోముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహన పత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎస్సై తో పాటు సివిల్ కానిస్టేబుల్స్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.






జగిత్యాల మండలం చల్గల్ రైల్వే ట్రాక్పై కైకేయి (17) అనే బాలిక రైలు కిందపడి ఆత్మహత్య. మృతురాలు ఒడిస్సాకు చెందిన బాలికగా గుర్తింపు. సమీపంలోని ఇటుక బట్టీల్లో పని చేసే కూలీగా గుర్తింపు.

# ఎల్కతుర్తి మండలంలో మహిళా మోర్చా ప్రచారం



ఎల్కతుర్తి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు స్వాతి, ప్రధాన కార్యదర్శి మమత ఆధ్వర్యంలో చాయి పే చర్చ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి జి. నిర్మలా రెడ్డి పాల్గొని ఉపాధి హామీ దగ్గర పని చేసే మహిళలను కలిసి బిజెపికి ఓటు వేయాల్సింది గా అభ్యర్థించారు. దేశంలో మళ్ళీ మోడీ కి ఓటు వేయాల్సిందిగా అదేవిధంగా కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి బండి సంజయ్ అన్న కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా కోరారు. మహిళలకు మోడీ ప్రభుత్వం ఇస్తున్న వివిధ పథకాల గురించి చెప్పుకుంటూ, బిజెపి ప్రభుత్వ హయాంలో ఉపాధి కూలీలకు కూలి రేట్లు పెంచిన విషయం వివరించారు. జై బిజెపి, జైజై బిజెపి, కమలం పువ్వు గుర్తుకు మన ఓటు, ఔర్ ఏక్ బార్ మోడీ సర్కార్ అంటూ నినాదాలు చేశారు.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వడ్లూరి కుమారస్వామి ఉద్యోగ పదవీ విరమణ, సన్మానించిన రఘునాథ్ రెడ్డి



చిగురుమామిడి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు వడ్లూరి కుమారస్వామి ఉద్యోగ పదవి విరమణ సన్మానం మహోత్సవ కార్యక్రమం సిద్దిపేట జిల్లా కోహెడ మండల్ వరుకోలు గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు దుబ్బాక బాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కుమారస్వామి 35 సంవత్సరములు తన ఉద్యోగ సర్వీస్ ఎక్కువ కాలం చిగురుమామిడి మండలంలోని కొనసాగిందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునితోపాటు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఇందుర్తి పాఠశాలలో వారు అందించిన సేవలను గుర్తించి అక్కడ విధులు నిర్వహించినప్పుడు ఎంపిక య్యారని వారి సేవలను పలువురు కొనియాడురు ఏ ఉద్యోగి కైనా పదవీ విరమణ తప్పదని అందులో భాగంగానే ఈరోజు కుమారస్వామి పదవి విరమణ చేపడుతున్నారన్నరు కుమారస్వామి దంపతులను పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు వారితో కలిసి గతంలో పనిచేసిన ఉపాధ్యాయులు వర్కుల్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున సన్మానించారు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు లింగారెడ్డి రిటైర్డ్ కార్యదర్శి రవీందర్ రెడ్డి గార్లతో కలిసి కుమారస్వామి దంపతులను శాలువా పూలదండల తో ఘనంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ.... కుమారస్వామి ఉపాధ్యాయు ని గా వారి సేవలు చిగురుమామిడి మండలం ఇందుర్తి సుందరగిరి తదితర పాఠశాలలో విద్యార్థులతో 100% ఉత్తీర్ణతతో పాటు ఆట పోటీలలో గెలిపించుకొని బహుమతులను తీసుకువచ్చేవారు పలు సంస్కృతితో కార్యక్రమాల్లో సైతం ముందుండేవారు ఏ ఉద్యోగికైనా ఉద్యోగ విరమణ, సన్మాన కార్యక్రమం ఉంటుందని అందులో భాగంగానే కుమారస్వామికి ఇంత ఘనంగా తోటి ఉపాధ్యాయ ఆత్మీయ మిత్రులతో కలిసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# పాఠశాల సమస్యలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన రిపోర్టర్ షరీఫ్



వేలేరు ఏప్రిల్ 19 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసి వెళ్ళిపోతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ దృష్టికి జెడ్ పిహెచ్ఎస్ పాఠశాలలో సమస్యలు ఉన్నాయని కనీసం బాత్రూంలు, ప్రహరి గోడ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రజామంటలు రిపోర్టర్ షరీఫ్ తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న కు టాయిలెట్స్ పనులు చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# అసోసియేట్ డైరెక్టర్ గా జమ్మికుంట వాసి సినిమా 'పారిజాత పర్వం'





జమ్మికుంట ఏప్రిల్ 19 (ప్రజామంటలు): కమెడియన్ సునీల్, చైతన్య రావు, వైవ హర్ష, శ్రద్ధా దాస్, మాళవిక, శ్రీకాంత్ అయ్యంగార్, సురేఖ వాణి మొదలగు వారు నటించి వనమాలి క్రియేషన్స్ బ్యానర్ నిర్మించిన పారిజాతపర్వం సినిమా ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా విడుదల అయ్యింది.ప్రేక్షకుల నుండి మంచి స్పందన వస్తుందని మూవీ మేకర్స్ తెలపడం జరిగింది. ఈ చిత్రానికి దర్శకులు: సంతోష్ కంభంపాటి, సంగీతం: రి, ఛాయాగ్రహణం: బాల సరస్వతి, నిర్మాతలు: మహిదర్ రెడ్డి, దేవేష్. ఈ చిత్రానికి జమ్మికుంట వాస్తవ్యుడు కుమార్ కోరే అసోసియేట్ డైరెక్టర్ గా పని చేయడం జరిగింది. జమ్మికుంట పట్టణం లోని హరిహర థియేటర్ లో చిత్రం ప్రదర్శిస్తున్నారు. కాబట్టి అందరూ కుటుంబ సమేతంగా వెళ్ళాలని కోరే కుమార్ విన్నవించుకోవడం జరిగింది. పూర్తిగా ఈ చిత్రం హాస్యంతో కూడుకుందని కోరే కుమార్ తెలిపారు.



# కాంగ్రెసులో చేరిన ముదిరాజ్, మత్స్యకార సంఘ సభ్యులు

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19 (ప్రజామంటలు): కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ ముదిరాజ్ మరియు మత్స్యకారుల సొసైటి సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నర్సింగరావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏఈఓ శ్యామ్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19 (ప్రజామంటలు) ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని వర్ష కొండ గ్రామంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ ఈఓ శ్యామ్ పరిశీలించారు. రైతులు వరిని తప్ప, తాలు లేకుండా తీసుక రావాలని సూచించారు. తూర్పార పట్టే యంత్రం ద్వారా వరిని తుప్పర పట్టించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్యామ్, పి పి సి వర్షకొండ ఇంచార్జ్ రాకేష్, రాజేష్, దిలీప్, రైతులు రాజేందర్, నవీన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

హసన్ పర్తి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందెల చిన్న, కలకోటి సుధాకర్, కాశబోయిన దూడయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు చేతుల మీదుగా బిఆర్ఎస్ కు చెందిన ముఖ్య నాయకులు చుంచు రవీందర్ వీఆర్వో పోలపల్లి రవి పోలపల్లి కుమార్, వెన్నపురెడ్డి బుచ్చిరెడ్డి, శ్రీపతి కుమార్, జనగాని శ్రీనివాస్ కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తదనంతరం వరంగల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందగట్ల నాగరాజు, సందెల కోర్నిల్ , కస్తూరి రవి, చుంచు వెంకటయ్య, అల్వాల మల్లయ్య, రాయబారపు శ్రీను, సందెల ఏలియా తదితరులు పాల్గొన్నారు.




# చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లో రూ. 93,000 పట్టివేత ఎస్సై అనిల్




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 19 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులో గల గండి హనుమాన్ ఆలయం వద్ద ఉన్నా అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ.93,000 రూపాయల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు. ఈ తనిఖీ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వాటర్ షెడ్ క్లైమెట్ ప్రూఫింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవం



భీమదేవరపల్లి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): ఏకే విశ్వనాథరెడ్డి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహణలో ముస్తఫాపూర్ గ్రామంలో నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్ వాటర్ షెడ్ వాతావరణ నిర్ధారిత పథకం (క్లైమెట్ ప్రూఫింగ్ ప్రాజెక్టు) ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు యొక్క ఉద్దేశ్యం తెలియచేస్తూ "వ్యవసాయంలో వాతావరణ మార్పులు - ప్రతికూల తీవ్రతను తగ్గించడం, మరింత మెరుగైన భూసార, నీటి సంరక్షణ-యాజమాన్య పద్ధతుల ద్వారా భూములు, పశు జీవాల ఉత్పదకత మెరుగుపరచడం తద్వార చిన్న సన్న కారు రైతుల ఆదాయాన్ని జీవన భద్రతను పెంచడం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ మార్పాటి రాంరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ టి. దేవెందర్, బ్యాంకు డైరెక్టర్ బొల్లిపెల్లి వీరారెడ్డి, వాటర్ షెడ్ కమిటి సభ్యులు, ఎన్.పి.ఓ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరము



జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు): లయన్స్ ఐ హాస్పిటల్ - రేకుర్తి వారి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హై స్కూల్ పాత బస్టాండ్ జగిత్యాల యందు నిర్వహించిన ఉచిత కంటి చికిత్స శిబిరములో కంటి శుక్లాలకు (మోతె బిందు) 200ల మందికి పైగా రోగులను పరీక్షించి మొత్తం 96 మందిని సెలెక్ట్ చేసి కరీంనగర్ రేకుర్తి ఐ హాస్పిటల్ కి మొదటి దశలో 35 మందిని ఈరోజు ఉచిత బస్సు సౌకర్యం మరియు వసతి సదుపాయంతో పంపించడం జరిగింది. ఇందులో భాగంగా ఆపరేషన్ కి వెళ్లే వారికి పండ్లని ఇవ్వడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ నందు అతి తక్కువ ధరలో సిటీ స్కాన్, ఎమ్మారై సదుపాయం కలదని అవసరం ఉన్నవారు వినియోగించుకోవాల్సిందిగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగడ్డ శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, మాజీ అధ్యక్షులు డా. తాటిపాముల సురేష్ కుమార్, శ్రీరాముల సుదర్శన్, రీజినల్ చైర్ పర్సన్ శివ శ్రీనివాస్, జోనల్ చైర్ పర్సన్ కాటిపెల్లి గంగారెడ్డి మరియు లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలి

### కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ఏప్రిల్ 19 (ప్రజామంటలు): అర్హత గల ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శు క్రవారం రోజున కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్లతో కలిసి వివిధ శాఖల అధికారులతో స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటింగ్ శాతం ఎక్కడ అయితే తక్కువగా ఉందో ఆయా ప్రాంతాలలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి ఓటు శాతం పెంచాలని, ఎక్కువగా పోలింగ్ శాతం ఉందో అక్కడ మెయింటైన్ చేయాలని అన్నారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతం పెంచే దిశగా వివిధ శాఖల ద్వారా స్వీప్ కార్యక్రమాలను ఈ నెల 20 నుండి వచ్చే నెల 11 వరకు రోజువారీ కార్యక్రమాలను ప్రణాళికలతో నిర్వహించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా విద్యా సంస్థలకు సెలవులు ఉన్నందున యువత తప్పలనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా కార్యక్రమాలను రూపొందించి విస్తృత పరచాలని అన్నారు. మే 13 జరిగే లోకసభ పోలింగ్ కేంద్రాలలో కనీస మాలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, దివాకర, ఆర్డీఓ పి.మధుసూదన్, స్వీప్ నోడల్ అధికారి మదన్ మోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు, స్వీప్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ రోడ్ షో

ఎల్కతుర్తి ఏప్రిల్ 19 (ప్రజామంటలు): ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో వినోద్ కుమార్ రోడ్ షో కు భారీగా తరలివచ్చిన జనాలు. మోసపూరితమైన కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని రైతులను మోసం చేసి గద్దె మీద కూర్చున్నారని శ్రీ లక్ష్మీ పథకం అని పెట్టి ఏ ఒక్క నిరుపేద కూడా సహాయం అందలేదని ఎద్దేవా చేశారు. ఎన్నటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు మేలు జరగదని ప్రజలకు తెలియజేశారు. ఇందులో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, ఎల్కతుర్తి మండలం ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, టిఆర్ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, ఎల్కతుర్తి ప్రెసిడెంట్ జంగం రాజు, సింగల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, వైస్ ఎంపీపీ తంగడ నగేష్, రైల్వే బోర్డు చైర్మన్ వెల్తురు స్వామి, సీనియర్ నాయకులు గొల్లె మహేందర్, మండల టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రచార రథాలను ప్రారంభించిన సింగాపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వేలేర్ ఏప్రిల్ 19 (ప్రజామంటలు): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. కడియం కావ్య గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పార్టీ శ్రేణులకు ఘనపూర్ ఇన్చార్జి సింగాపురం ఇందిర మరియు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ప్రచార వాహనాలను స్టేషన్ ఘనపూర్ ఇంచార్జీ సింగపురం ఇందిర. మరియు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జి సింగాపురం ఇందిర మాట్లాడుతూ.... ప్రచార రథాలు గల్లీ గల్లీ, వాడ వాడ తిరిగేలా ముమ్మరంగా ప్రచారం చేసి డా.కడియం కావ్య ను అఖండ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి లకు కానుకగా ఇవ్వాలని శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలనకు ఆకర్షితులై బీజేపీలో చేరిన అమీర్ పేట కాంగ్రెస్ నాయకులు



సికింద్రాబాద్ ఏప్రిల్ 19 ( ప్రజామంటలు): సనత్ నగర్ నియోజకవర్గం అమీర్ పేట్ డివిజన్ బాపూనగర్ కాంగ్రెస్ నాయకులు టి. సందీప్ కుమార్, శ్రీరామ్, పవన్ కుమార్, గణేష్, జె. సాయితేజ, కె. పృథ్వీ లు బేగంపేట్ ఆఫీసులో రాష్ట్ర బీజేపీ యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి సమక్షంలో శుక్రవారం బీజేపీ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. అవినీతి లేని పాలన సాగిస్తున్న మోడీ పాలన కు ఆకర్షితులై బీజేపీ లో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, కిరిటా, పార్శీ పరమేశ్, సగత్ వాళ్ వంశీ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి

### మాజీ ఉపసర్పంచ్ సురేష్

వేలేరు ఏప్రిల్ 19 (ప్రజామంటలు): వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల యూత్ అధ్యక్షులు గోవిందా సురేష్ మాట్లాడుతూ.... మండలానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన అభివృద్ధి ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ నాయకులు ఎంపీపీ మాజీ జెడ్పిటిసి లోకల్ లో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ఔపద్తలేదని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి పై తప్పుగా మాట్లాడితే ఖబర్దార్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.... ఒక మహిళను అవమానించారని అలాంటి సంస్కారం మాకు లేదని ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు. అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధమని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు గోవిందా సురేష్, యూత్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జోగు ప్రసాద్ సోషల్ మీడియా, కొ య్యడ అశోక్, ఇట్టబోయిన సంపత్, మారబోయిన రాజు, కొయ్యడ మ హేందర్, సంపెల్లి రమేష్, ఫారూఖ్, సాంబరాజు, రాజు, సూత్రపు సంపత్, శ్రీనివాస్, కల్యాణ్, నీలం సాంబరాజు, గజెల్లి ప్రసాద్,



# కాంగ్రెస్ ఔట్ డేటెడ్ పార్టీ

### దానికి కాలం చెల్లిందన్న రాజ్‌నాథ్

### హైదరాబాద్‌లో బిజెపి ప్రచారంలో కేందరమంత్రి



హైదరాబాద్,ఏప్రిల్19 ( ప్రజామంటలు): కాంగ్రెస్ అవుట్‌డేటెడ్ పార్టీ.. దేశ రాజకీయాల్లో ఉనికిని కోల్పోతుంది అని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. సికింద్రాబాద్ బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నామినేషన్ పక్రియకు ముందు ఏర్పాటు చేసిన పార్టీ సభలో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. కాంగ్రెస్ కాలం చెల్లిపోయింది. దేశ రాజకీయాల్లో తన ఉనికిని కోల్పోయింది. బీజేపీ మాత్రం దేశ నిర్మాణం కోసమే రాజకీయాలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఉద్దేశించి, తెలంగాణలోని అధికార పార్టీకి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. అయితే తెలంగాణ ఏర్పాటు ఘనత బీఆర్ఎస్‌కు కాదని, అనేక మంది త్యాగాల వల్లే దక్కుతుందని సూచించారు. గత కాంగ్రెస్ హయాంలో అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ..అటల్ బిహారీ వాజ్‌పేయి, నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వాలపై ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేదని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం సాధించిన విజయాలను వివరిస్తూ.. మోదీ నాయకత్వంలో దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. కిషన్ రెడ్డి (సికింద్రాబాద్), ఈటల రాజేందర్ (మల్కాజ్‌గిరి)లకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గడిచిన పది సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం ఒక్క అవినీతి లేకుండా నరేంద్ర మోడీ పాలన చేస్తున్నాడని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. ఖమ్మం బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఖమ్మం నగరంలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం నగరంలోని జెడ్.పీ సెంటర్ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొట్టినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు అవినీతి ప్రభుత్వాలే అని విమర్శించారు. ఈ ప్రభుత్వాల హయాంలో రైతులను మోసం చేసి యూరియా కుంభకోణం చేశాయని,రైతులపై భారం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు మోదీ ఆర్థిక సాయం చేశారన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని అమలు చేశామని గుర్తు చేశారు.మహిళలకు సమాన హక్కుల కోసం మోదీ ప్రభుత్వం చట్టాలను చేసిందన్నారు. ముస్లింల కోసం త్రిపుల్ తలాకును తొలగించామని,మూడోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. బీజేపి అధికారంలోకి రాగానే దేశంలో ఒకే పౌరసత్వాన్ని తీసుకురాబోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రధానిగా పనిచేసినప్పుడు పేదరికం తొలగిస్తామన్నారు కానీ ఇప్పటికీ పేదరికం అలానే ఉందన్నారు రాజ్ నాథ్ సింగ్. రష్యా, ఉక్రెయిన్ యుద్ధ సమయంలో తెలుగు ప్రజలను 22 వేల మందికి పైగా విద్యార్థులను స్వదేశానికి తీసుకువచ్చిన ఘనత ప్రధాని మోడీదన్నారు.బీజేపిని గెలిపించి మూడోసారి మోదీని ప్రధాన మంత్రిని చేద్దామని ఖమ్మం ప్రజలు కూడా బీజేపిని ఆదరిస్తారన్నారు. ఇదిలావుంటే అంతకుముందే సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం దర్శించుకున్నారు. మెహబూబ్ కాలేజీలో సికింద్రాబాద్ నియోజకవర్గ విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు నగరానికి చేరుకున్న ఆయన ముందుగా అమ్మవారి ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మహంకాళి దేవస్థానం నుంచి మెహబూబ్ కాలేజీ వరకు నిర్వహించిన ర్యాలీగా బయల్దేరారు. ఆయన వెంట మంత్రి కిషన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.





## దుబాయ్‌లో స్తంభించిన జనజీవనం

### భారీ వర్షానికి దుబాయ్ అతలాకుతలం

### ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం

### వర్షపునీటితో నిండిపోయిన రహదారులు

### నాలుగు రోజులు గడుస్తున్నా దయనీయ పరిస్థితులు




దుబాయ్,ఏప్రిల్19 (ప్రజా మంటలు): గత మంగళవారం కురిసిన భారీ వర్షానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అతలాకుతలం అయింది. ఎన్నడూ లేనంతగా కుండపోత వర్షం కురిసింది. ఏడాదిన్నర వర్షమంతా కొన్ని గంటల్లోనే కురిసి దుబాయ్‌ను దడదడలాడించింది. పలుచోట్ల రోడ్లు, ఇళ్లు ఏకమైపోయాయి. మరికొన్ని కోతకు గురయ్యాయి. భారీ నీటి ప్రవాహానికి కార్లు, బైకులు, వస్తువులు కొట్టుకుపోయాయి. దాదాపు నాలుగు రోజులు గడుస్తున్నా.. ఇప్పటికీ పరిస్థితులు చక్కబడలేదు. ఓ వైపు అధికారులు.. సహాయ బృందాలు పని చేస్తున్నా.. వర్షపు నీరు ఇంకా రోడ్లు, ఇళ్ల మధ్య నిలిచిపోయి ఉన్నాయి. దీంతో ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు తీరక అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితులు లేవంటూ పలువురు సోషల్ మీడియా వేదికగా పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా వీడియోలు పెడుతున్నారు. అంటే వర్షం ఎంతగా కురిసిందో దీని బట్టి చెప్పొచ్చు.ఏప్రిల్ 15 సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం వరకు ఏకధాటిగా వర్షం కురిసింది. మొదట చినుకులతో నెమ్మదిగా ప్రారంభమై.. అనంతరం ఒక్కసారిగా తీవ్ర ప్రభావం చూపించింది. విపరీతంగా వర్షం కురిసింది. 1949 తర్వాత అంతటి వర్షం కురవడం మళ్లీ ఇదే కావడం విశేషం. ఇక వర్షపునీరు అపార్ట్‌మెంట్ల కింద నిలిచిపోవడంతో కార్లు వెళ్లే పరిస్థితులు లేవు. దీంతో ఉద్యోగులంతా ఇళ్లకే పరిమితమైపోయారు. మరోవైపు వర్షపునీరు బయటకు పంపేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉంటే పలు కార్యాలయాలు, స్కూళ్లకు సెలవులు ప్రకటించాయి.ఇక భారీ వర్షానికి దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం వర్షపునీటితో నిండిపోయింది. దీంతో ఆయా దేశాలకు చెందిన విమాన సర్వీస్‌లన్నీ నిలిచిపోయాయి. మరోవైపు అధికారులు వేగంగా పరిస్థితులను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ విద్యుత్ సరఫరా పునరుద్ధరించ బడలేదు. దీంతో చీకట్లోనే ప్రజలు మగ్గుతున్నారు. విద్యుత్ అధికారులు కూడా విద్యుత్ లైన్లను సరి చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది సహజంగానే వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కృత్రిమ వర్షాలతో పని ఉండదని సాధారణంగా వర్షాలు పడొచ్చని సూచించింది. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది.

# ధోని బ్యాటింగ్‌కు వస్తే టీవీలు పగిలిపోతాయ్



చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని గురించి సౌతాఫ్రికా స్టార్ బౌలర్ డేయిల్ స్టెయిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 42 ఏళ్ల వయసులోనూ తగ్గేదేలే అంటూ అద్భుతమైన బ్యాటింగ్ చేస్తున్నాడని పేర్కొన్నారు. ఇక, వింటేజ్ ధోనిని గుర్తుచేస్తూ ఐపీఎల్–2024లోనూ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో విరుచుకుపడుతున్నాడు.. నిజానికి ఎంఎస్ ధోనిని చూసేందుకే చాలా మంది స్టేడియాలకు వెళ్తున్నారు.. ధోని బ్యాటింగ్‌కు వస్తున్నాడంటే టీవీలకు అతుక్కుపోయేవాళ్లు కోట్ల మంది ఉన్నారు.. అందులో నేనూ కూడా ఒకడినే అని డేయిల్ స్టెయిన్ చెప్పారు. ఐపీఎల్‌తో ఇక్కడ మాత్రమే కాదు.. సౌతాఫ్రికాలో నాలాంటి ఎంతో మందికి ఎనలేని సంతోషాన్ని ఇస్తున్నాడు అని డేయిల్ స్టెయిన్ పేర్కొన్నారు. నిజంగా చెప్పాలంటే నేను ఎక్కువగా టీవీ చూడను.. ఐపీఎల్ సమయంలో మాత్రం సీటుకు అతుక్కుపోతానన్నారు. కానీ నా గర్ల్‌ఫ్రెండ్ టీవీ పగిలిపోతుందని అంటుంది.. ఎందుకంటూ ఎప్పుడూ అది.. ఐపీఎల్‌కు స్టక్ అయిపోయి ఉంటుంది లెండి అని అతడు చెప్పుకొచ్చాడు. నేను ఎంఎస్ ధోని షాట్లు చూస్తూ ఎంజాయ్ చేస్తున్నాను.. ఓ అభిమానిగా ఆ కోణంలోనే ధోని ఆటను ఎంజాయ్ చేస్తున్నా.. అతడు కొట్టే ప్రతీ షాట్‌ను ఆస్వాదిస్తాను.. నిజం చెప్తున్నా తన ఇన్నింగ్స్ చూసినప్పుడల్లా నాకు ఎంతో ఆనందం వేస్తుందని స్టెయిన్ తెలిపారు. అయితే, ధోనిని మిడిలార్డర్‌లో బ్యాటింగ్ కు తీసుకు వస్తే ఇంకా బాగుంటుంది కదాని డేయిల్ స్టెయిన్ కోరారు. ఇక, ఇవాళ లక్నో సూపర్ జెయింట్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ తలపడబోతుంది.. స్టెయిన్ వ్యాఖ్యలకు ఫిదా అవుతున్న మహేంద్ర సింగ్ ధోని అభిమానులు.. మా మనసులోని మాట నువ్వు చెప్పావు అని కామెంట్స్ చేస్తున్నారు. తలా ఫినిషర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో వస్తే మరిన్ని మెరుపులు చూడొచ్చని పేర్కొంటున్నారు. అయితే, అదే సమయంలో ధోని మోకాలి నొప్పిని గుర్తు చేసుకంటూ.. తలా అలా క్రీజులోకి వచ్చి ఒక్క షాట్ ఆడినా సంతోషమేనంటున్నారు. సీఎస్‌కే ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది.

## నాకు ఆర్సీబీ తరపున ఆడాలని ఉంది



ఐపీఎల్ 2024లో లక్నో సూపర్ జెయింట్ కెప్టెన్ కేఎల్ రాహుల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రవీచంద్రన్ ఆశ్విన్ కు సంబంధించిన యూట్యూబ్ ఛానల్ లో క్రికెట్‌కు సంబంధించిన పలు అంశాలపై ఇద్దరూ చర్చించుకున్నారు. ఈ సందర్భంగా %=జదీ% టీమ్ గురించి, అలాగే, హెూం గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో ఆడటం గురించి ఆసక్తిర విషయాలను తెలిపారు. కర్ణాటకకు చెందిన ఆటగాడిని కావడంతో ఆర్‌సీబీ తరపున ఆడాలనే కోరిక ఉంది అని తన అభిప్రాయాన్ని కేఎల్ రాహుల్ వ్యక్తం చేశాడు. అయితే, ఐపీఎల్ లోకి 2022లో కొత్తగా వచ్చిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు సారథ్య బాధ్యతలను కేఎల్ రాహుల్ నిర్వహిస్తున్నారు. టీమ్ ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన తొలి ఏడాదే ప్లేఆఫ్స్ కు జట్టును చేర్చి.. తనలోని కెప్టెన్సీగా సత్తా చాటాడు. అయితే, దీనికి ముందు అతను పంజాబ్ కింగ్స్‌కు సారథిగా వ్యవహరించారు. అయితే, 2022లో ఎల్ఎస్‌జీలో కెప్టెన్‌గా చేరాడు. రెండు సీజన్లలో జట్టుకు నాయకత్వం వహించినప్పటికీ.. అతను బహుశా ఈ ఫ్రాంచైజీతో సంతోషంగా లేడు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవలి కేఎల్ రాహుల్ అశ్విన్ యూట్యాబ్ ఛానల్ లో ప్రకటనతో అర్థం అవుతుంది. ఇక, కేఎల్ రాహుల్ 2013లో ఆర్సీబీ తరపున అరంగేట్రం చేసాడు.. ఆ తర్వాత అతను 2014, 2015లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కొనసాగాడు. దీని తర్వాత, 2016 సంవత్సరంలో అతను మళ్లీ ట్రేడ్ ద్వారా ఆర్సీబీకి వచ్చాడు. అయితే 2017వ సీజన్ లో గాయం కారణంగా దూరమయ్యాడు. దీంతో 2018లో ఆర్సీబీ అతడ్ని వేలంలోకి వదిలేసింది. ఇక, పంజాబ్ కింగ్స్ కేఎల్ ను తమ జట్టులో చేర్చుకుంది. 2018 నుంచి 2021 వరకు పంజాబ్‌కు కెప్టెన్ గా ఉన్నారు.. ఆ తర్వాత 2022 సంవత్సరంలో కొత్త ఫ్రాంచైజీ లక్నో సూపర్ జెయింట్స్ రాహుల్‌ను తమ జట్టుకు కెప్టెన్‌గా చేసింది. అప్పటి నుంచి కేఎల్ రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఐపీఎల్ ఆడుతున్నారు. అతను ఇప్పటి వరకు 124 ఐపీఎల్ మ్యాచ్‌లలో 4, 367 పరుగులు చేయగా.. ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి.

# టీమిండియాతో అమెరికాకు ఎంఎస్ ధోని

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వెల్లడి



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ భారత మాజీ ఆటగాడు ఎంఎస్ ధోనీకి సంబంధించిన కీలక విషయాన్ని వెల్లడించాడు. వాస్తవానికి, ఎంఎస్ ధోని అభిమానులందరూ ధోని వీలైనంత ఎక్కువగా ఆడాలని కోరుకుంటారు. అదే సమయంలో ఎంఎస్ ధోని %ు%20 ప్రపంచ కప్ 2024 సమయంలో %ఖూూా%లో ఉంటాడని రోహిత్ శర్మ వెల్లడించాడు. జూన్ 1 నుంచి అమెరికా, వెస్టిండీస్‌లో టీ20 ప్రపంచకప్ జరగనుంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే టీ20 ప్రపంచకప్ ఆడనుంది. టీమిండియా ఎంపిక విషయంలో ఏ ప్లేయర్‌ను ఎంపిక చేస్తారు, ఎవరిని ఎంపిక చేయరు అనే ఊహాగానాలు ఇప్పటికే జోరుగా సాగుతున్నాయి. దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోనీ అద్భుతమైన ప్రదర్శన చేశారని ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రశంసించారు. క్లబ్ ప్రైరీ ఫైర్ పోడ్‌కాస్ట్‌లో జరిగిన సంభాషణలో గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ.. ఈ ఐపీఎల్‌లో ఇద్దరు యువ వికెట్‌కీపర్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. వారి భవిష్యత్తు చాలా బాగుంటుందని నేను భావిస్తున్నాను అంటూ చెప్పుకొచ్చాడు. రోహిత్ శర్మ స్పందిస్తూ.. ప్రపంచకప్ సమయంలో ధోనీ అమెరికాలో ఉంటాడని తెలిపాడు.. రోహిత్ మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నాడు. ముంబై ఇండియన్స్‌పై నాలుగు బంతులు ఆడేందుకు వచ్చిన అతను మ్యాచ్‌లో భారీ ప్రదర్శన చేశాడు. చివరికి, అతని పరుగులే గెలుపు, ఓటమి మధ్య అతిపెద్ద వ్యత్యాసాన్ని సృష్టించాయి. టీ20 వరల్డ్ కప్ కోసం ఎంఎస్‌ని ఒప్పించడం కష్టమే. అయితే, అతను ఖచ్చితంగా టీ20 ప్రపంచకప్ సమయంలో అమెరికాకు వస్తాడు. ఎందుకంటే అతను అక్కడ గోల్ఫ్ ఆడుతున్నాడు అంటూ చెప్పుకొచ్చాడు. ఈ సీజన్‌లో ఎంఎస్ ధోని అద్భుతంగా రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 5 మ్యాచ్‌లు ఆడిన ధోని 236 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో తన పాత స్టైల్‌లోనే సిక్సర్లు కొడుతున్నాడు.

# 3 వికెట్లతో చరిత్ర సృష్టించిన జస్ప్రీత్ బుమ్రా



ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు.

బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ %ఖూూ% చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. పంజాబ్ కింగ్స్‌పై ముంబై ఇండియన్స్ అద్భుత విజయం సాధించిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ముంబై విజయం తర్వాత, అతను తన పేరిట ఒక భారీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ 2024 33వ మ్యాచ్‌లో ముంబై 9 పరుగుల తేడాతో పంజాబ్‌ను ఓడించింది. ఈ సీజన్‌లో ముంబైకి మూడో విజయం. 21 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసిన బుమ్రా ముంబై విజయంలో హీరోగా నిలిచాడు. 32 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టిన గెరాల్డ్ కోయెట్జీ నుంచి అతనికి పూర్తి మద్దతు లభించింది. తన అద్భుతమైన బౌలింగ్‌తో బుమ్రా ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. దీంతో అతను పర్పుల్ క్యాప్ హెూల్డర్‌గా కూడా మారాడు. పర్పుల్ క్యాప్ రేసులో అతను 7 మ్యాచ్‌ల్లో 13 వికెట్లతో అగ్రస్థానానికి చేరుకున్నాడు. టోర్నీలో అత్యుత్తమ పేసర్ విషయానికి వస్తే తనకు దగ్గరగా ఎవరూ లేరని మరోసారి నిరూపించుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు గెలుచుకున్న పేసర్‌గా అతను రికార్డు సృష్టించాడు. బుమ్రా, ఉమేష్ యాదవ్‌లకు తలో 10 అవార్డులు గెలుచుకున్నారు. ఏబీ డివిలియర్స్ %ఖూూ% చరిత్రలో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకున్నాడు. అతని పేరు మీద 25 అవార్డులు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 192 పరుగులు చేసింది. అయితే, ముంబై ఇచ్చిన లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ జట్టు 19.1 ఓవర్లలో 183 పరుగులకు ఆలౌటైంది. బుమ్రా, కోయెట్జీ అద్భుతాలు చేశారు. వారిద్దరూ అశుతోష్ శర్మ తుఫాన్ ఇన్నింగ్స్‌ను చెడగొట్టారు. అశుతోష్ 28 బంతుల్లో 61 పరుగులు చేసి పంజాబ్‌ను తిరిగి పోటీలోకి తీసుకువచ్చాడు. అయితే కోయెట్జీ అతనిని పెవిలియన్ చేర్చి, పంజాబ్ ఆశలకు ముగింపు పలికాడు.

# నాకు ఆ రూల్ నచ్చలేదు: రోహిత్ శర్మ

ఐపీఎల్‌లో ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌పై భారత సారథి, ముంబై ఇండియన్స్ సీనియర ఆటగాడు రోహిత్ శర్మ షాకింగ్ కామెంట్స్ చేశాడు. 2023 నుంచి ఈ రూల్ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా దీని వల్ల ప్రతీ జట్టు మ్యాచ్ పరిస్థితిని బట్టి ఇంపాక్ట్ ప్లేయర్‌ను ఆడిస్తారు. పిచ్ అనుకూతను బట్టి ఇంపాక్ట్ ఆటగాడిగా తీసుకుంటారు. అయితే ఈ నిబంధన వల్ల చాలా జట్లు ప్రయోజనం పొందుతున్నాయి. కానీ ఈ రూల్‌పై రోహిత్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆల్‌రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారు..



ఈ మేరకు తాజాగా దీనిపై మాట్లాడిన హిట్ మ్యాన్.. ఈ నిబంధన వల్ల శివమ్ దూబె, వాషింగ్టన్ సుందర్ వంటి ఆల్‌రౌండర్లు బౌలింగ్ చేయలేకపోతున్నారని చెప్పాడు. ఇది భారత క్రికెట్‌కు అంత మంచిది కాదన్నాడు. 'ఆల్‌రౌండర్ల ఎదుగుదలకు ఈ రూల్ అడ్డంకిగా మారిందని భావిస్తున్నా. ఎందుకంటే క్రికెట్‌ను ఆడించాల్సింది 11 మందితోనే. 12 మంది కాదు. నాకు ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ నచ్చలేదు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసం ఇలా చేస్తున్నారు. కానీ, క్రికెట్ కోణంలో పరిశీలిస్తే.. సరైనది కాదు. నేను మీకు చాలా ఉదాహరణలు చెప్పగలను. వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబె వంటి వారు బౌలింగ్ చేయడం లేదు. ఇది మాకు (భారత జట్టు) మంచిది కాదు' అని రోహిత్ అన్నాడు. ఇదిలావుంటే ఈ సీజన్‌లో ముంబై ఆటతీరుపై స్పందిస్తూ.. 'ఇన్నేళ్ల ఐపీఎల్ చరిత్రలో ముంబైకి ఇలాంటి పరిస్థితి కొత్తేమీ కాదు. ఈ సీజన్‌లో పేలవంగా ఆరంభించినా ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయి. కొత్త ఆటగాళ్లు జట్టులోకి వచ్చినప్పుడు ఇలా జరుగుతుందంటూ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.

## హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై మహ్మద్ నబీ అసంతృప్తి

ముంబై ఇండియన్స్ కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై సొంత జట్టు ప్యాన్స్ కాదు.. సహచర ఆటగాళ్లు సైతం అసంతృప్తిగా ఉన్నారనే విషయం మరోసారి బహిర్గతమైంది. హార్దిక్ తీరును ఎప్పిటికప్పుడు సహచర ఆటగాళ్లు మాత్రం ఎండగడుతూనే ఉన్నారు. రోహిత్, బుమ్రా, సూర్యకుమార్ లాంటి సీనియర్లు గతంలో తమ అసంతృప్తిని వెల్లగక్కగా.. నిన్న పంజాబ్‌తో మ్యాచ్ పూర్తైన తర్వాత మరో సీనియర్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ (ఆఫ్ఘనిస్తాన్) తన ఇన్‌స్టా స్టోరీలో ఓ పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్‌లో నబీ ఫ్యాన్ పోస్ట్ చేసిన దాన్ని అతడు తిరిగి పోస్ట్ గా యాడ్ చేశాడు. ఇంతకీ ఆ పోస్ట్‌లో ఏముందంటే.. మీ కెప్టెన్ (ముంబై ) తీసుకునే కొన్ని నిర్ణయాలు చాలా ఆశ్చర్యకరంగా ఉన్నాయి.. నేటి మ్యాచ్‌లో నబీ బౌలింగ్ చేయలేదు.. కీలక సమయంలో రెండు క్యాచ్‌లు, ఓ రనౌట్ చేసి ముంబై గెలుపులో నబీ కీలకపాత్ర పోషించాడని అతడి అభిమాని హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తిని వెల్లగక్కాడు. ఇక, ఇదే పోస్ట్‌ను మహ్మద్ నబీ కూడా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టుకుని పరోక్షంగా తన అభిమానికి సపోర్ట్ ఇచ్చాడు. హార్దిక్ కెప్టెన్సీపై అసంతృప్తిని నేరుగా బయట పెట్టనప్పటికీ పరోక్షంగా తనలో భావాన్ని ఈ విధంగా వ్యక్త పరిచాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ గా మారింది. ముంబై ఇండియన్స్‌లో చాలా మంది సీనియర్ల లాగే నబీ కూడా అసంతృప్తిగా ఉన్నాడంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు చర్చించుకుంటున్నారు. కొందరు మహ్మద్ నబీకి మద్దతుగా నిలుస్తూ.. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ నిర్ణయాలను తప్పుబడుతున్నారు.



## హార్దిక్ పాండ్యాను పట్టించుకోని ఆకాశ్ మధ్వాల్

ఐపీఎల్–2024లో పంజాబ్ కింగ్స్– ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ ఆఖరి వరకు తీవ్ర ఉత్కంఠ రేపింది. చివరి ఓవర్ వరకు ఇరు జట్ల మధ్య విజయం ఊగిసలాడిన ఆఖరికి ముంబై వైపు మొగ్గు చూపించింది. ఫలితంగా హార్దిక్ సేన ఈ సీజన్‌లో ఎట్టకేలకు మూడో విజయాన్ని నమోదు చేసింది. అయితే, గురువారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో చోటు చేసుకున్న ఓ ఆసక్తికర ఘటన సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. కాగా, చండీగడ్‌లోని



ముల్లన్‌పూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ చేసింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ముంబై సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ(78) సాధించగా.. రోహిత్ శర్మ (36), తిలక్ వర్మ(18 బతుల్లో 34–నాటౌట్) రాణించడంతో ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఇక, లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్ కింగ్స్ 14/4 స్కోరుతో తేలికగా మ్యాచ్‌ను ముంబైకి ఇచ్చేస్తుంది అనుకునే సమయంలో పంజాబ్ హీరోలు శశాంక్ సింగ్(25 బంతుల్లో 41), అశుతోశ్ శర్మ(61) రెచ్చిపోవడంతో.. ముంబై జట్టుకి చెమటలు పట్టించారు. ఓ దశలో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పేశారు అనే అనుమానం వచ్చింది. టెయిలెండర్ హర్‌ప్రీత్ బ్రార్(21) పోరాడిన ఫలితం లేకపోయింది. చివర్లో హర్షల్ పటేల్(1 నాటౌట్)తో పాటు కగిసో రబడ క్రీజులో ఉండగా ఆఖరి ఓవర్‌లో పంజాబ్ విజయ 12 పరుగులు కావాల్సి వచ్చింది. ఈ క్రమంలో ముంబై ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్యా పేసర్ ఆకాశ్ మధ్వాల్ తో బౌలింగ్ వేయించాడు. చావో రేవో తేల్చుకోవాల్సిన స్థితిలో.. తీవ్ర ఒత్తిడి నడుమ ఆకాశ్ మధ్వాల్ ఫీల్డ్ సెట్ చేసే సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ దగ్గరకు వెళ్లి సలహాలు తీసుకున్నాడు. కానీ, అదే సమయంలో హార్దిక్ పాండ్యా ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నా ఆకాశ్ పెద్దగా పట్టించుకోలేదు.. రోహిత్‌తో చాలా సేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com